Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక




సంపుటి : 25 | సంచిక : 156 | హైదరాబాద్ | బుధవారం 11 జూన్ 2025 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

### సమూల మార్పులా..

# కొత్తవారికే పరిమితమా?

## శాఖల కేటాయింపుపై కసరత్తు

- అధిష్ఠానంతో ముఖ్యమంత్రి రేవంత్ చర్చలు
- ఖర్గే, రాహుల్ గాంధీలతో సుదీర్ఘ మంతనాలు
- ఢిల్లీకి వెళ్లిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- నేడు హస్తినకు భట్టి విక్రమార్క!



ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన ఏడాదిన్నర తర్వాత మంత్రివర్గ విస్తరణ చేపట్టగా.. ఇప్పుడు అందరి దృష్టి శాఖల కేటాయింపుపైకే మళ్లింది. మంత్రుల శాఖల్లో సమూల మార్పులు జరుగుతాయా లేదా విస్తరణలో కొత్తగా పదవులు దక్కించుకున్న వారికి శాఖల కేటాయింపుల వరకే ప్రక్రియ పరిమితం అవుతుందా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఒకరిద్దరు మంత్రుల విషయంలో పార్టీ అధిష్ఠానం అసంతృప్తితో ఉందని, వారి శాఖల్లో మార్పులు జరగవచ్చనే ప్రచారం కాంగ్రెస్ వర్గాల్లో జరుగుతోంది. అయితే, మార్పులు జరిగితే ఒకరిద్దరికి పరిమితం కాదని, సమూలంగా జరిగే అవకాశం ఉంటుందని, లేదా విస్తరణలో అవకాశం పొందినవారికి శాఖలు కేటాయించడం వరకే పరిమితం కావొచ్చని మరికొందరు నాయకులు పేర్కొంటున్నారు. సోమవారం ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి... ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. మంగళవారం ఉదయం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేతోనూ చర్చలు జరిపారు. అనంతరం అగ్రనేత రాహుల్‌గాంధీ, మల్లికార్జునఖర్గేలతో రేవంత్‌రెడ్డి సుదీర్ఘ మంతనాలు జరిపినట్లు తెలిసింది. దాదాపు రెండు గంటల చర్చల అనంతరం కూడా శాఖలపై స్పష్టత రాలేదని సమాచారం. కేసీ వేణుగోపాల్, ఖర్గేలతో జరిగిన చర్చల్లో ఒకరిద్దరు మంత్రుల పనితీరుపై లోతుగా చర్చ జరిగినట్లు తెలిసింది. సీఎం ఇంకా ఢిల్లీలోనే ఉన్నారు. శాఖల కేటాయింపుపై మరింత కసరత్తు కోసం అందుబాటులో ఉండాలని ఆయనను అధిష్ఠానం పెద్దలు కోరి ఉండొచ్చని పార్టీ నాయకులు చెబుతున్నారు. నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మంగళవారం రాత్రి ఢిల్లీ వెళ్లారు. అక్కడ వేగంగా జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో ఆయనే వెళ్లారా లేక అధిష్ఠానం పిలిచిందా అన్నదానిపై స్పష్టత లేదు. ఉప ముఖ్యమంత్రి భట్టి కూడా బుధవారం ఢిల్లీ వెళ్లనున్నట్లు తెలిసింది.

### ఇటు బుజ్జగింపులు.. అటు చర్చలు

మంత్రివర్గ విస్తరణలో జి.వివేక్, వాకిటి శ్రీహరి, లక్ష్మణ్‌కుమార్‌లకు చోటు లభించగా... అవకాశం కోసం ఎదురుచూసినా రానివారు అసంతృప్తితో ఉన్నారు. ఒకవైపు వీరిని బుజ్జగించే పనిలో నిమగ్నమై ఉండగా, ఇప్పుడు శాఖల కేటాయింపుపై అధిష్ఠానం విస్తృతంగా చర్చలు జరపడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇద్దరు కీలక మంత్రుల వద్ద రెండేసి ముఖ్య శాఖలు ఉన్నాయి. ఓ మంత్రి నుంచి ప్రధానమైన ఓ శాఖను మార్చి.. ప్రస్తుతం

- మిగతా 2వ పేజీలో



# హరీశ్‌రావు ఎన్నికపై ఆధారాల్లేకుండా ఆరోపణలు

## విచారణార్హమైన అంశాలేవీలేవు

### పిటిషన్‌ను తిరస్కరిస్తూ హైకోర్టు తీర్పు

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

సిద్దిపేట ఎమ్మెల్యేగా హరీశ్‌రావు ఎన్నికను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌లో ఎలాంటి ఆధారాల్లేకుండా ఆరోపణలున్నాయని హైకోర్టు వెల్లడించింది. ఈ ఎన్నికల పిటిషన్‌లో విచారణార్హమైన అంశాలేవీ లేవని తేల్చి చెప్పింది. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని నిబంధనల ప్రకారం ఆరోపణలకు తగ్గ ఆధారాలను సమర్పించడంలో పిటిషనర్ విఫలమయ్యారని పేర్కొంది. ఆ పిటిషన్‌ను తిరస్కరిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. హరీశ్‌రావు ఎన్నికను సవాలు చేస్తూ నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి జి.చక్రధర్‌గౌడ్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్ విచారణార్హం కాదని, చట్టప్రకారం ఆధారాల్లేకుండా సమర్పించిన ఎన్నికల పిటిషన్‌ను విచారణకు ముందే తిరస్కరించాలంటూ హరీశ్‌రావు మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.శరత్ విచారణ చేపట్టి మంగళవారం తీర్పు వెలువరించారు. హరీశ్‌రావు తరఫున సీనియర్ న్యాయవాది జె.రామచంద్రరావు, న్యాయవాది ఆర్.చంద్రశేఖర్‌రెడ్డిలు వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనల అనంతరం న్యాయమూర్తి తీర్పు వెలువరించారు.

# 2,125 కోట్ల పెట్టుబడులు

## ముందుకొచ్చిన యూఏఈ కంపెనీలు శైవ గ్రూప్, టొరనిస్ క్యాపిటల్

-2లో

- 5,020 మందికి ఉద్యోగావకాశాలు
- శ్రీధర్‌బాబు సమక్షంలో 5 సంస్థలతో అవగాహన ఒప్పందం
- వచ్చే మూడేళ్లలో 24 వేల కోట్ల పెట్టుబడులకు సంసిద్ధత



# నకిలీ విత్తన కంపెనీలపై చర్యలు తీసుకోవాలి

## భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

రైతులను మోసం చేస్తున్న నకిలీ విత్తన కంపెనీలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతులు పెట్టిన పెట్టుబడి తిరిగి వచ్చేలా కంపెనీలతో చర్చించి తగిన న్యాయం చేయాలని కోరారు. సీడ్ కంపెనీల అక్రమాలతో మోసపోయిన గద్వాల జిల్లా రైతులు స్థానిక భారాస నేత విజయ్‌కుమార్ కురువ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని నందినగర్‌లో మంగళవారం కేటీఆర్‌ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. సీడ్ కంపెనీలు చేసిన మోసంతో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆవేదనను విన్న కేటీఆర్.. గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్‌తో ఫోన్‌లో మాట్లాడారు. సీడ్ కంపెనీలతో చర్చలు నిర్వహించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు

# జులైలో ఎప్‌సెట్ కౌన్సెలింగ్

## జోసా తరహాలో ఈసారి నమూనా సీట్లను కేటాయిస్తాం

- కెరీర్ కౌన్సెలింగ్ కోసం త్వరలో హెల్ప్‌లైన్ .. ఇంజినీరింగ్ విద్యపై ఒకరోజు అవగాహన సదస్సు
- రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి




ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

రాష్ట్రంలో ఎప్‌సెట్ కౌన్సెలింగ్ జులై మొదటి లేదా రెండో వారంలో ప్రారంభిస్తామని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి వెల్లడించారు. ఈసారి గతంలో కంటే ముందుగా కౌన్సెలింగ్ నిర్వహించి సకాలంలో తరగతులు ప్రారంభించాలనుకున్నామని, ఈ క్రమంలోనే జేఎన్‌టీయూహెచ్ తనిఖీలను కూడా పూర్తి చేశామని తెలిపారు. అయితే అఖిల భారత సాంకేతిక విద్యామండలి(ఏఐసీటీఈ) అనుమతులు పొందిన కళాశాలల జాబితా ఈ నెల 30 నాటికి పంపిస్తామని చెప్పడంతో కౌన్సెలింగ్ ప్రారంభించలేదని చెప్పారు. మంగళవారం తన కార్యాలయంలో ఉపాధ్యక్షులు ఇటికాల పురుషోత్తం, ఎస్‌కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. "బి కేటగిరి ప్రవేశాలకు అనుమతి ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారని కొందరు చెబుతున్నారు. గత ఏడాది జులై 31 వరకు యాజమాన్య కోటా సీట్ల భర్తీకి

- మిగతా 2వ పేజీలో



# అర్హులందరికీ సదరం ధ్రువీకరణ పత్రాలు

## జారీలో వైద్యులు మానవత చూపాలి: సీతక్క

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

రాష్ట్రంలో అర్హులైన దివ్యాంగులందరికీ సదరం ధ్రువీకరణపత్రాలు ఇవ్వాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క సూచించారు. ఎలాంటి వైకల్యం ఉంది, ఎంత శాతం మేర వైకల్యం ఉంది అనే అంశాన్ని వైద్యులు పక్కాగా గుర్తించి మానవతతో

- మిగతా 2వ పేజీలో

# కేంద్రంలో ఒక్క రూపాయి అవినీతి జరిగినట్లు ఆరోపణలు లేవు

## మోదీ పాలనలో అన్ని వర్గాలకూ సమాన న్యాయం

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి



ప్రజాతీర్పు ప్రతినిధి, అమరావతి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో ఒక్క రూపాయి అవినీతి జరిగినట్లు కూడా ఆరోపణలు రాలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కేంద్రంలో మోదీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం ఆయన విజయవాడలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మోదీ పాలనలో దేశంలోని అన్ని వర్గాల వారికి సమాన న్యాయం జరుగుతోందని చెప్పారు. "ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై దాడులు చేసి.. వాయుసేన శక్తియుక్తులను ప్రపంచానికి కేంద్రం చాటిచెప్పింది. జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. 2014కు ముందు 32%గా ఉన్న రాష్ట్రాల పన్నుల వాటాను పెంచిన ఘనత ఎన్డీయే సర్కారుకు దక్కుతుంది. 2014లో 6.91 కోట్ల మంది పన్ను చెల్లిస్తుండగా, 2024-25 నాటికి ఈ సంఖ్య 15.66 కోట్లకు పెరిగింది. చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించాం. అయోధ్య ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసి.. కోట్ల మంది హిందువుల కలను మోదీ ప్రభుత్వం నెరవేర్చింది" అని వివరించారు. రాజమహేంద్రవరం

- మిగతా 2వ పేజీలో



# నేడు జస్టిస్ ఘోష్ కమిషన్ ముందుకు కేసీఆర్

## ఉదయం 11:30 గంటలకు విచారణ ప్రారంభం

- ఆయనతోపాటు పలువురు ముఖ్యనేతలు వెళ్లే అవకాశం

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

కాళేశ్వరంపై విచారణ తుది దశకు చేరుకుంటోంది. ఇన్నాళ్లూ అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను ప్రశ్నించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇటీవలే మాజీ మంత్రులనూ విచారించింది. బుధవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను క్రాస్

- మిగతా 2వ పేజీలో



# మోదీ పాలన దేశానికి స్వర్ణయుగం

## 11 ఏళ్లలో తెలంగాణకు రూ.12 లక్షల కోట్ల కేటాయింపు

### కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

మోదీ 11 ఏళ్ల పాలన భారత్‌కు స్వర్ణయుగం లాంటిదని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. ఇదే వ్యవధిలో తెలంగాణకు సమ్మక్క-సారక్క గిరిజన వర్సిటీని మంజూరు చేయడమే కాకుండా రూ.12 లక్షల కోట్ల నిధులను కేటాయించారని, ఐఐఎం ఏర్పాటు ప్రతిపాదనలు కూడా ఉన్నాయని చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో మోదీ పాలనలో చేపట్టిన అభివృద్ధి పథకాలపై ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో కూడిన 'వికసిత్ భారత్ కా అమృత్ కాల్: సేవా, సుశాసన్, గరీబ్ కల్యాణ్ కే 11 సాల్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. "గత 11 ఏళ్ల మోదీ పాలన ఎంతో పారదర్శకంగా జరిగింది. ప్రజలే కేంద్ర బిందువుగా, వారిని భాగస్వాములను

- మిగతా 2వ పేజీలో

# 2,125 కోట్ల పెట్టుబడులు

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్



రాష్ట్రంలో రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు యూఏఈకి చెందిన శైవ గ్రూప్, టారనిస్ క్యాపిటల్ సంయుక్తంగా ముందుకొచ్చాయి. ఈ మేరకు సచివాలయంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో మంగళవారం రాష్ట్రానికి చెందిన 5 కంపెనీలతో అవగాహన ఒప్పందాన్ని (ఎంఓయూ) కుదుర్చుకున్నాయి. ఈ పెట్టుబడుల ద్వారా 5,020 మంది తెలంగాణ యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఎంఓయూ అనంతరం సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీధర్‌బాబు మాట్లాడారు. "రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి.. తెలంగాణ యువతకు ఉద్యోగాలు కల్పించాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వ సంకల్పం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. ఏడాదిన్నర కాలంలో రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చాం. ఫలితంగా ప్రైవేటు రంగంలో లక్ష మందికి పైగా యువతకు ఉద్యోగాలు లభించాయి. తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చిన యూఏఈకి చెందిన ప్రముఖ కంపెనీలు శైవ గ్రూప్, టారనిస్ క్యాపిటల్‌ను ప్రభుత్వం తరపున సాదరంగా ఆహ్వానిస్తున్నాం. ఇవి సంయుక్తంగా రాష్ట్రానికి చెందిన 'రివలేషన్స్ బయోటెక్'లో రూ.1,360 కోట్లు, 'మనాకిన్ బయో'లో రూ.340 కోట్లు, 'స్వబోధ ఇన్ఫినిటీ ఇన్వెస్ట్‌మెంట్స్ అడ్వైజర్స్'లో రూ.80 కోట్లు, 'ఎగ్జిగెంట్ డ్రిల్లింగ్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్'లో రూ.90 కోట్లు, 'యంత్ర టెక్ కంట్రోల్స్'లో రూ.255 కోట్లు పెట్టుబడులు పెడుతున్నాయి. వచ్చే మూడేళ్లలో బయోటెక్, ఏఐ, డేటా సెంటర్, డిఫెన్స్, ఎనర్జీ, ఫిన్‌టెక్, పబ్లిక్ సెక్టార్స్ తదితర రంగాల్లో మరో రూ.24 వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు శైవ గ్రూప్, టారనిస్ క్యాపిటల్ సంసిద్ధత వ్యక్తం చేశాయి. ఈ రెండు కంపెనీలు వచ్చే మూడేళ్లలో యాంటీ డయాబెటిక్, ఫుడ్ మేనేజ్‌మెంట్ తదితర ఉత్పత్తులకు సంబంధించి ఫోర్త్ సిటీ, ఏఐ సిటీల్లో పెట్టుబడులు పెట్టనున్నాయి. ప్రభుత్వంపై నమ్మకం ఉంచి.. 'తెలంగాణ రైజింగ్'లో భాగస్వామ్యమయ్యేందుకు ముందుకొచ్చిన వీరికి ప్రత్యేక ధన్యవాదాలు.

### ప్రభుత్వంపై దుష్ప్రచారం..

'రాష్ట్రానికి పెట్టుబడులు రావడం లేదు.. పరిశ్రమలు వెళ్లిపోతున్నాయి' అంటూ మా ప్రభుత్వంపై కొందరు పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారు. ఇలాంటివారికి మేం తీసుకొస్తున్న పెట్టుబడులు, కల్పిస్తున్న ఉద్యోగాలు కనిపించడం లేదా? ఒక్కసారి తెలంగాణ ప్రజలు ఆలోచించాలి. ఇక్కడి యువత ప్రతిభే మాకున్న పెద్ద ఆస్తి. డిగ్రీ, ఇంజినీరింగ్ పట్టా తీసుకుని బయటికొచ్చే విద్యార్థుల్లో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు ఉండటం లేదనే ఫిర్యాదు పారిశ్రామికవేత్తల నుంచి తరచూ వస్తోంది. ఈ అంతరాన్ని తగ్గించేందుకే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ని ఏర్పాటుచేశాం.

### తెలంగాణ.. ప్రతిభకు చిరునామా..

తెలంగాణ అవకాశాల గని.. ప్రతిభకు చిరునామా. అంతర్జాతీయ భాగస్వామ్యాలకు గమ్యస్థానం. ప్రజా ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుంది. తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలి" అని శ్రీధర్‌బాబు పారిశ్రామికవేత్తలను కోరారు. ఈ కార్యక్రమంలో శైవ గ్రూప్ ఛైర్మన్, సీఈవో అమిత్ జగన్నాథ్‌వర్మ, టారనిస్ క్యాపిటల్ సీఈవో నికోలస్ ఎస్. బింగ్‌హామ్, రివలేషన్స్ బయోటెక్ ఎండీ రవిచంద్ర బీరం, మనాకిన్ బయో డైరెక్టర్ జశ్వంత్ ప్రణవ్ యతిరాజాం, స్వబోధ ఇన్ఫినిటీ ఇన్వెస్ట్‌మెంట్స్ అడ్వైజర్స్ సీఈవో సంకర్ష్ చందా, ఎగ్జిగెంట్ డ్రిల్లింగ్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ పాండు రంగారావు తమ్మినేని, యంత్ర టెక్ కంట్రోల్స్ సీఈవో సమీర్‌కాంత్, ఈ ఒప్పందానికి సమన్వయకర్త రాయ్ డిన్‌రోచ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జస్టిస్ ఘోష్ కమిషన్ ముందుకు కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)



ఎగ్జామి నేషన్ చేయనుంది. బూర్గుల రామకృష్ణారావు భవన్‌లో ఉదయం 11:30 గంటలకు ఈ విచారణ ప్రారంభంకానుంది. మేడిగడ్డ బ్యారేజీ కుంగడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సీపేజీ నేపథ్యంలో గత ఏడాది మార్చిలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్‌తో ప్రభుత్వం న్యాయ విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి బ్యారేజీల నిర్మాణ ఇంజినీర్లు, క్వాలిటీ కంట్రోల్, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్, సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్, నీటిపారుదల, ఆర్థిక శాఖల అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను విచారించడం, వారి నుంచి అఫిడవిట్లు తీసుకొని క్రాస్ ఎగ్జామినేషన్‌ను సైతం పూర్తిచేసింది. ఈ నెల 6న ఆర్థిక శాఖ మాజీ మంత్రి ఈటల రాజేందర్, 9న నీటిపారుదల శాఖ మాజీ మంత్రి హరీశ్‌రావు విచారణకు హాజరయ్యారు. ఇప్పటివరకు మీడియా, కమిషన్‌లోని ఇంజినీర్ల సమక్షంలోనే విచారణ జరిగింది. నేడు కేసీఆర్ విషయంలో ఇదే పద్ధతిని అనుసరిస్తారా లేక కేవలం కమిషన్ అధికారుల వరకే పరిమితమై ఇన్‌కెమెరా విచారణ, క్రాస్ ఎగ్జామినేషన్ చేస్తారా అన్నది చూడాల్సి ఉంది.

### పార్టీ నేతల చర్చలు

కేసీఆర్‌తో భారాస నేతలు మంగళవారం మరోసారి సమావేశమై పలు అంశాల గురించి సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది. హరీశ్‌రావుతో కమిషన్ చర్చించిన విషయాలతోపాటు అదనంగా అడిగే అవకాశం ఉన్న అంశాల గురించి కూడా లోతుగా చర్చించినట్లు సమాచారం. బుధవారం కేసీఆర్ వెంట పార్టీ ముఖ్యనాయకులు కూడా రానున్నారు. విచారణ సమయంలో పరిమితంగా కొందరిని అనుమతించే అవకాశం ఉన్నందున తొమ్మిది మందితో కూడిన జాబితాను ముందుగానే ఇచ్చినట్లు తెలిసింది. ఇందులో హరీశ్‌రావుతోపాటు మధుసూదనాచారి, ప్రశాంత్‌రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పద్మారావుగౌడ్, బండారి లక్ష్మారెడ్డి, మహమూద్ అలీ, ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్‌లు ఉన్నట్లు వినికిడి.

# పెంచిన బస్‌పాస్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్

పెంచిన బస్‌పాస్ ఛార్జీలను తగ్గించాలని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో విద్యార్థులు మంగళవారం హైదరాబాద్‌లోని బస్‌భవన్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఛార్జీలు పెంచడం వల్ల పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుందన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం విద్యార్థులపై ఎలాంటి భారం మోపలేదని గుర్తుచేశారు. ధర్నాలో పాల్గొన్న బీఆర్‌ఎస్వీ ఉపాధ్యక్షుడు సతీశ్, కడారి స్వామి యాదవ్, బీఆర్‌ఎస్వీ శ్రేణులు, విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ప్రజలను దోచుకోవడానికి ప్రభుత్వం అలవాటు పడింది: ఎమ్మెల్సీ కవిత

ప్రజలను దోచుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అలవాటు పడిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. పెంచిన బస్‌పాస్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ.. మంగళవారం జాగృతి ఆధ్వర్యంలో బస్‌భవన్ ఎదుట ఆమె బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ఛార్జీల పెంపుతో విద్యార్థులు, చిరుద్యోగులపై ఆర్థిక భారం పడుతుందన్నారు. అనంతరం కవితతో పాటు జాగృతి నేతలను పోలీసులు అదుపులోకి తీసుకొని కంచన్‌బాగ్ ఠాణాకు తరలించారు.



# జులైలో ఎప్‌సెట్ కౌన్సెలింగ్

(మొదటి పేజీ తరువాయి)




నోటిఫికేషన్ ఇవ్వలేదని గుర్తించాలి. బి కేటగిరి సీట్ల భర్తీని ఆన్‌లైన్ చేయాలని వినతులు వస్తుండటంతో దీనిపై తగిన సూచనలు ఇవ్వాలని ప్రభుత్వానికి లేఖ రాశాం. ఇంజినీరింగ్ ఫీజుల నిర్ధారణపై రెండు మూడు రోజుల్లో ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల సీట్ల భర్తీకి సంబంధించి జోసా కౌన్సెలింగ్ తరహాలో ఈసారి ఎప్‌సెట్‌లోనూ నమూనా సీట్ల కేటాయింపు(మాక్ సీట్ ఎలకేషన్) నిర్వహిస్తాం. దీనివల్ల విద్యార్థులు ముందుగా తాము ఇచ్చిన వెబ్ ఆప్షన్లకు ఎక్కడ సీటు వస్తుందో ఒక అంచనాకు వస్తారు. ఆ తర్వాత అవసరమైతే వెబ్ ఆప్షన్లు మార్చుకొని అసలైన కౌన్సెలింగ్‌లో పాల్గొంటారు.

### విద్యార్థుల సందేహాలు తీరుస్తాం

విద్యార్థులకు కెరీర్ కౌన్సెలింగ్ సరిగా లేకపోవడం పెద్ద లోపం. దానికి పరిష్కారంగా వచ్చే రెండు మూడు నెలలపాటు ఉన్నత విద్యామండలిలో హెల్ప్‌లైన్ ఏర్పాటు చేస్తాం. ఫోన్ చేసి నిపుణుల సూచనలు, సలహాలు పొందొచ్చు. ఇంజినీరింగ్ విద్యపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తాం. కోర్ బ్రాంచీల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వివరించేందుకు వర్సిటీ ఆచార్యులు, పరిశ్రమల నిపుణులతో ఈ నెల 16 – 21 మధ్య ఒకరోజు జేఎన్‌టీయూహెచ్ ప్రాంగణంలో అవగాహన సదస్సు నిర్వహిస్తాం. హైదరాబాద్‌లో నాలుగు ఎడ్‌టెక్ కంపెనీలు వివిధ ప్రైవేటు, డీమ్డ్ వర్సిటీలతో ఒప్పందాలున్నాయని బీటెక్ ప్రవేశాలు నిర్వహిస్తున్నాయని ఫిర్యాదులు అందాయి. ఈ నెల 13లోపు వివరణ ఇవ్వాలని వాటికి నోటీసులు జారీ చేశాం. ఆ తర్వాత తగిన చర్యలు తీసుకుంటాం. విద్యార్థులు కళాశాలలో ప్రవేశాలకు ముందు ఏఐసీటీఈ గుర్తింపు ఉందా.. ఏ వర్సిటీకి అనుబంధంగా ఉంది.. తదితర వివరాలను పరిశీలించాలి. ఈసారి డిగ్రీ కోర్సులకు 142 క్రెడిట్లు ఉంటాయి. కొత్త సిలబస్‌ను అందుబాటులోకి తీసుకొస్తాం. తెలంగాణ ఉన్నత విద్య సంస్కరణల బిల్లు కోసం కసరత్తు జరుగుతోంది. దాన్ని సీఎం రేవంత్‌రెడ్డికి అందజేస్తాం. విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. కాంట్రాక్టు అధ్యాపకులను తొలగించం" అని బాలకిష్టారెడ్డి వివరించారు.



# సమూల మార్పులా.. కొత్తవారికే పరిమితమా?

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి వద్ద ఉన్న ఓ శాఖను ఆయనకు ఇవ్వొచ్చని ప్రచారం ఉంది. అయితే, ఆయన పనితీరుపై అధిష్ఠానం అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. జనవరిలో మంత్రులతో నిర్వహించిన సమావేశంలోనూ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. మరో సీనియర్ మంత్రి వద్ద ఉన్న రెండు శాఖల్లో ఒక దాన్ని ఇంకో మంత్రికి ఇచ్చి... ఆయన వద్ద ఉన్న శాఖను ఈయనకు ఇచ్చే అవకాశం ఉన్నట్లు కూడా ప్రచారంలో ఉంది. అయితే మంత్రుల శాఖలను మార్చడానికి నిర్ణయిస్తే సమూల మార్పులకు దారితీస్తుందని, ఇది కొత్త సమస్యలను సృష్టించే అవకాశం ఉందని కొందరు పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. వీలైనంత తక్కువ మార్పులు చేయడం లేదా కొత్తవారికి శాఖలు కేటాయించడం వరకే పరిమితం కావాలని సీఎం సూచించినట్లు ప్రచారం జరుగుతున్నా... దీనిపై స్పష్టత లేదు. కొత్త మంత్రులకు కూడా ముఖ్యమైన శాఖలు కేటాయించాలనే అభిప్రాయంతో అధిష్ఠానం ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కనివారితో పాటు ఓ మంత్రి సైతం అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారంలో ఉంది. తాజాగా మంత్రివర్గంలో చేరిన ఓ నాయకుడు తనకు కీలక శాఖ అప్పగించాలని అధిష్ఠానాన్ని కోరుతున్నట్లు తెలుస్తోంది.

### ముఖ్యమంత్రిని కలిసిన వివేక్

మంత్రివర్గంలో కొత్తగా చేరిన జి.వివేక్ దిల్లీలో కేసీ వేణుగోపాల్, ఖర్గేలతో పాటు రేవంత్‌రెడ్డిని కలిశారు. వివేక్ వెంట ఆయన కుమారుడు, పెద్దపల్లి ఎంపీ వంశీ, మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్ ఉన్నారు. అనంతరం వివేక్ విలేకర్లతో మాట్లాడుతూ మంత్రులకు శాఖల కేటాయింపుపై అధిష్ఠానంతో ముఖ్యమంత్రి చర్చలు జరుపుతున్నారని పేర్కొన్నారు. ఒకటి రెండు రోజుల్లో ఇది పూర్తవుతుందన్నారు. ఎవరికి ఏ శాఖ కేటాయించాలనేది ముఖ్యమంత్రి అధికార పరిధిలోని అంశమని అభిప్రాయపడ్డారు. పార్టీ నాయకత్వం సామాజిక న్యాయం పాటిస్తూ ఎస్సీ, బీసీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించిందన్నారు. పేదల కోసం కాంగ్రెస్ ఎలా పనిచేస్తోందో ప్రజలకు తెలియజేయాలని పార్టీ అధ్యక్షుడు ఖర్గే తనకు సూచించారని ఆయన తెలిపారు.

# అర్హులందరికీ సదరం ధ్రువీకరణ పత్రాలు

(మొదటి పేజీ తరువాయి)

వాటిని జారీ చేయాలన్నారు. హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలో సదరం ధ్రువీకరణపత్రాల జారీకి సంబంధించి మంగళవారం వైద్యులకు నిర్వహించిన వర్క్‌షాపులో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, సదరం డైరెక్టర్ సాయి కిశోర్, ఎయిమ్స్, గాంధీ, ఉస్మానియా, నిమ్స్‌లోని పలు విభాగాధిపతులు, వైద్యనిపుణులు హాజరయ్యారు. సీతక్క మాట్లాడుతూ "ఎలాంటి పొరపాట్లు జరగకుండా వైద్యులు ఓర్పు, నేర్పుతో, మానవత్వాన్ని జోడించి వైకల్య పరీక్షలు నిర్వహించాలి. సర్టిఫికెట్లు ఇవ్వకపోతే దివ్యాంగులు నష్టపోతారు" అని మంత్రి అన్నారు.

# కేంద్రంలో ఒక్క రూపాయి అవినీతి జరిగినట్లు ఆరోపణలు లేవు

(మొదటి పేజీ తరువాయి)

పార్లమెంటు సభ్యురాలు, భాజపా రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు పురందేశ్వరి మాట్లాడుతూ.. అవినీతి రహిత పాలన కోసమే కేంద్రంలో భాజపాను ప్రజలు గెలిపిస్తున్నారన్నారు. రాష్ట్రంలో వైకాపా హయాంలో రాక్షస పాలన సాగిందని మండిపడ్డారు. మోదీ 11 ఏళ్ల పరిపాలనపై రూపొందించిన పుస్తకాన్ని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ఆవిష్కరించారు. మోదీ పాలనా విజయాలపై ఫొటో ప్రదర్శనను ప్రాంగణంలో ఏర్పాటుచేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి, విదేశీ పర్యటన ముగించుకుని తొలిసారి రాష్ట్రానికి వచ్చిన పురందేశ్వరికి గన్నవరం విమానాశ్రయంలో పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.

### రేవంత్‌రెడ్డి పాలనకు దశ, దిశ లేదు!

తెలంగాణ రాష్ట్రంలో సరైన దశ, దిశ లేకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన సాగుతోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు మంగళవారం ఆయన విజయవాడలో మాట్లాడారు. విభజన సమయంలో తెలంగాణ రాష్ట్రం మిగులు బడ్జెట్‌తో ధనిక రాష్ట్రంగా ఉందని ప్రచారం చేశారన్నారు. 11 ఏళ్లలో సుమారు రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారని విమర్శించారు. ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు జీతాలు, పింఛన్‌లు, గుత్తేదారులకు బిల్లులు చెల్లించలేని పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తప్పుడు విధానాలు, పాలనతో ఆర్థిక పరిస్థితులు మరింత దారుణంగా తయారవుతున్నాయని దుయ్యబట్టారు.

# మోదీ పాలన దేశానికి స్వర్ణయుగం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తూ పాలన కొనసాగిస్తున్నారు. 2014 కన్నా ముందు భారత్‌కు ప్రపంచ దేశాల్లో పెద్దగా గుర్తింపు ఉండేది కాదు. మోదీ హయాంలో ప్రపంచంలో నాలుగో ఆర్థిక శక్తిగా దేశం ఎదిగింది. ఏకంగా 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారు. ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్ లక్ష్యంగా దేశం అన్ని రంగాల్లో దూసుకెళ్తోంది. లక్షకుపైగా అంకుర సంస్థలు ఏర్పాటయ్యాయి. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల అభ్యున్నతే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి. కేంద్రం నుంచి రూపాయి విడుదలైతే వంద శాతం నిధులు కిందిస్థాయికి చేరుతున్నాయి. మావోయిస్టులు హింసామార్గాన్ని ఎంచుకున్నందుకే వారి ఏరివేత కొనసాగుతోంది. ఉత్తర భారతదేశంతో పోలిస్తే దక్షిణ భారత రాష్ట్రాలు విద్యలో, అభివృద్ధిలో చాలా ముందున్నాయి. హైదరాబాద్ ప్రగతిపథంలో దూసుకెళ్తోంది. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు క్వాంటం సాంకేతికతను సైతం ఆ రాష్ట్రానికి తెస్తున్నారు. బెంగళూరు, తమిళనాడు, కేరళల్లో అనేక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు వస్తున్నాయి" అని ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పైడి రాకేశ్‌రెడ్డి, పాల్వాయి హరీశ్‌బాబు, ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, భాజపా ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో గడ్డం వినోద్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**మంచిర్యాల జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 10**

ఈరోజు హైదరాబాదులోని బెల్లంపల్లి ఎమ్మెల్యే నివాసంలో గడ్డం వినోద్ వెంకట్ స్వామి కలిసిన కాంగ్రెస్ నాయకులు ప్రధానమైన సమస్య బెల్లంపల్లి పట్టణం నుండి హైదరాబాదుకు సుపర్ లగ్జరీ బస్సును వేయాలని మరియు బెల్లంపల్లి పట్టణంలో రైల్వే మూడోవ లైను నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో రెగ్యులర్ గా వచ్చే రైళ్లు మంచిర్యాల వరకే నిలిపివేయడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు కనుక బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు బస్సులు లేక తీవ్ర ఇబ్బందులకు రాత్రి సమయంలో మరి ఎక్కువ గా గురవుతున్నారని మన ప్రజా నాయకులు ఎమ్మెల్యే గడ్డం వినోద్ కి,ముచ్చర్ల మల్లయ్య పట్టణ అధ్యక్షులు బెల్లంపల్లి,నాతరి స్వామి టీపీసీసీ ప్రచార కార్యదర్శి,బండి రాము కాంగ్రెస్ సేవాదళ్ మాజీ జిల్లా అధ్యక్షులు, తెలియపరచడం జరిగింది వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆర్టీసీ డిఎం శ్రీనివాస్ తో చరవాణిలో మాట్లాడి బస్సులను పెట్టాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.



## ఎన్ సిసి శిక్షణ శిబిరంలో అగ్ని ప్రమాదాల నివారణ అవగాహన కార్యక్రమం

**ప్రజాతీర్పు ప్రతినిధి, రామడుగు జూన్10**

అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వ్యవహరించాల్సిన జాగ్రత్తలు నియంత్రించే పద్ధతులను ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందని కల్నల్ ఆఫీసర్ ఏ కే జయంతి తెలిపారు. ఎన్సిసి క్యాడెట్ల శిక్షణ శిబిరంలో భాగంగా అగ్నిమాపక శాఖ వారి ఆధ్వర్యంలో రామడుగు మండలం వెదిర గ్రామంలోని ఆల్ఫోర్స్ ఇంటర్నేషనల్ పాఠశాలలో మంగళవారం అగ్ని ప్రమాదాల నివారణ ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అకస్మాత్తుగా జరిగే ప్రమాదాలతో ప్రాణ నష్టం ఆస్తి నష్టం కూడా సంభవించే అవకాశం ఉన్నందున ప్రమాదం అనుభవించినప్పుడు అవగాహనతో నివారించాల్సిన అవసరం ఎంతగానో ఉందని అన్నారు. విద్యుత్ సంబంధిత ప్రమాదాలు, వంటగదిలో ప్రమాదాలతో పాటు నిర్లక్ష్యం వలన జరిగే ప్రమాదాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అన్ని ప్రమాదం సంభవించే సమయంలో అగ్నిమాపక సిబ్బంది సహకారాలు తీసుకోవాలని అలాగే అగ్ని ప్రమాద నివారణ పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా హెూం విధానం కార్బన్ డయాక్సైడ్ పౌడర్ లిక్విడ్ వివిధ విభాగాల పద్ధతులను విద్యార్థులకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. విపత్తులు అకస్మాత్తుగా ఎదురైనప్పుడు ముందు వరుసలో ఉండి సేవా భావం వ్యక్తీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజు నాయక్, అడ్మిన్ ఆఫీసర్ కృష్ణ, సబ్ మేజర్ సాగర్ సింగ్, సిబ్బంది, క్యాడట్లు తదితరులు పాల్గొన్నారు.



## అల్వాల్ సర్కిల్ కు సంబంధించిన అభివృద్ధి పనుల కొరకు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని కలసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**ఆల్వాల్ ప్రజా తీర్పు ప్రతినిధి (వినోద్):-**

మంగళవారం మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని మర్యాదపూర్వకంగా కలిసి అల్వాల్ సర్కిల్ కు సంబంధించిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ప్రతిపాదనలు అందజేసి, హిందూ, ముస్లిం స్మశాన వాటికలను అభివృద్ధి పరచి మౌలిక వసతులు కల్పించాలని, అదేవిధంగా మొహరం పండుగ ఏర్పాట్లకు మౌలిక సదుపాయాలు కలిపించాలని కోరుతూ వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్, బిఆర్ఎస్ నాయకులు, బోరా కమ్యూనిటీ ముస్లిం సోదరులతో కలసి వినతి పత్రాలు అందజేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే.




## షానగర్ లో ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ శిబిరం

**ప్రజాతీర్పు ప్రతినిధి, రామడుగు జూన్ 10**

మండలంలోని షానగర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ ఆరోగ్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించినట్లు రామడుగు మండల వైద్యాధికారి రమేష్ తెలిపారు. జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధా రాజేందర్ ఆధ్వర్యంలో 84 మందికి వివిధ రకాల రక్త పరీక్షలు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెదిర ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ పవన్ కుమార్, ఎంపీడీవో రాజేశ్వరి, ఎంపీఓ శ్రవణ్, హెల్త్ సూపర్వైజర్ పవన్ కుమార్, జిల్లా ల్యాబ్ టీం ఇన్చార్జి మహిపాల్, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బలమైన "ఆర్థికవ్యవస్థ"గా రూపుదిద్దుకుంటున్న "భారత్"

- ఎన్నికలు ఎప్పుడు జరిగినా తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే
- స్థానిక పోరులో గ్రామ గ్రామాన కాషాయ జెండాలు ఎగరాల్సిందే

**తిరునగరి ఆంజనేయస్వామి ప్రజాతీర్పు ప్రత్యేక ప్రతినిధి హుజురాబాద్**



ప్రపంచంలో బలమైన ఆర్థిక వ్యవస్థగా రోజురోజుకు మన దేశం పొందుకుంటున్నదని... నరేంద్ర మోడీ భారత ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన సమయంలో ఎక్కడో 11వ స్థానంలో ఉన్న మన ఆర్థిక వ్యవస్థ నేడు ప్రపంచ అగ్ర నేతలు ఊహించని విధంగా నాలుగవ స్థానానికి ఎగబాకిందంటే ప్రధానిగా మోడీ తీసుకుంటున్న నిర్ణయాలు ఎంత శక్తివంతంగా ఉంటున్నాయో దీనిని బట్టి అర్థమవుతున్నదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.. ఆ పార్టీ సీనియర్ నేత ఇనుకొండ నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. మోడీ నాయకత్వంలో గత 11 సంవత్సరాల స్వల్ప కాలంలో దేశం సాధించిన అభివృద్ధి స్వాతంత్రం లభించిన తర్వాత ఏ ప్రధాని హయాంలో కూడా ఇంత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరగలేదని ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు. ఒకవైపు దేశంలోనే పేద ప్రజలకు... వ్యవసాయదారులకు సంక్షేమ కార్యక్రమాలను అందజేస్తూనే... మరోవైపు అన్ని రంగాలలో ప్రపంచాన్ని ధీటుగా భారతదేశాన్ని తీర్చిదిద్దే విధంగా ప్రధాని మోడీ అహర్నిశలు శ్రమిస్తున్న విషయం ఈ దేశ పౌరులకు తెలిసిందేనని ఆయన కొనియాడారు. మంగళవారం హుజురాబాద్ ప్రతాపవాడలో గల శిశు మందిర్ ప్రాంగణంలో పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరగగా... నాగేశ్వరరావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హుజురాబాద్ ప్రాంత బూత్ కమిటీల అధ్యక్షులు.. కార్యవర్గ సభ్యులు... కార్యకర్తలు... ఆపై స్థాయి నాయకులు పాల్గొని మొదటగా మొక్కలు నాటారు. ప్రధాని నరేంద్ర మోడీకి మొక్కలు నాటడం అంటే... వాటిని పెంచడం అంటే మహా అభిమానమని... ఇలాంటి ఆయనకు సంబంధించిన ఆశయాలను దేశ హితం కోసం మనమందరం కొనసాగించాలని నాగేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. గత 11 సంవత్సరాలుగా దేశంలో సుపరిపాలన కొనసాగుతున్నదని... అగ్ర రాజ్యాలు అసూయపడేలా మన దేశం అన్ని రంగాలలో పురోగమించడం దేశ ప్రజల అదృష్టమని... ఇలాంటి నాయకత్వాన్ని దేశ ప్రజలు ఎప్పుడు కోరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూనే దేశ రక్షణ విషయంలో మోడీ తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచ నేతలనే విస్మయాలకు గురి చేస్తున్నదని... ఇటీవల ఎవరు ఊహించని రీతిలో ఆపరేషన్ సింధూర్ పేరుతో మన సైనికులు నిర్వహించిన సాహసమైన ఆపరేషన్ ప్రపంచ దేశాలను నివ్వేరపరిచిందని... 140 కోట్ల మంది దేశ ప్రజలు తెల్లవారి లేచి చూసేవరకు మన సైనికులు ప్రదర్శించిన ప్రతిభా పాటవాలను తెలుసుకొని ముక్కున వేలేసుకున్నారని ఆయన మొన్నటి తాజా ఉదంతాన్ని గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా సైనికులకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చినట్లయితే వారి ప్రతిభ పాటవాలు ఏమిటో ఆపరేషన్ సింధూర్ ద్వారా నిరూపితమైందని ఆయన పేర్కొన్నారు. దేశంలోనే యువతీ యువకులు ఆపరేషన్ సింధూర్ సంఘటనను మరచిపోలేకపోతున్నారని... ఈ ఉదంతం ప్రతి ఒక్కరిలో ఉత్తేజాన్ని నింపిందని నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. దేశంలో ప్రజలందరూ భారతీయ జనతా పార్టీ నాయకత్వాన్ని... ప్రధాని మోడీ సారధ్యాన్ని నిరంతరం కోరుకుంటున్నారని... బిజెపికి ప్రత్యామ్నాయ పార్టీ అంటూ జాతీయ స్థాయిలో మరో పార్టీ కనుచూపుమేరలో కనిపించడం లేదని.... మనుగడ కోసం చిన్న చిన్న పార్టీలన్నీ ఏకమై విచ్ఛిన్నకరమైన రాజకీయాలకు పాల్పడుతూ దేశ అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని... ప్రజలందరూ వారి ప్రయత్నాలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టడం అభిలాష నియమని ఆయన కొనియాడారు. తెలంగాణలో కొంత ఆలస్యం అయినప్పటికీ ఏదో ఒక రోజు ఈ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం తధ్యమని... స్వల్ప కాలంలోనే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు దూరమైందని... ఆ పార్టీపై ఆ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు పెట్టుకున్న ఆశలు అడియాశలయ్యాయని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ మాదిరిగానే రాష్ట్రంలో ప్రతిపక్షంగా పేరుకు మాత్రమే పిలవబడుతున్న భారత రాష్ట్ర సమితి సైతం క్రమక్రమంగా ఉనికిని కోల్పోతున్నదని... ప్రజలు భారతీపార్టీ పార్టీని ప్రత్యామ్నాయంగా అధికారంలోకి రావాలని కోరుకుంటున్నట్లు నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. త్వరలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగే అవకాశం ఉందని... గ్రామాలలో మనం ఈ ఎన్నికలలో పట్టు సాధించినప్పుడే అసెంబ్లీ ఎన్నికలలో అధికారం చేజిక్కించుకునే అవకాశం ఉంటుందని... అందువల్ల కార్యకర్తలు సంఘటితంగా ఉంటూ.... కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు వివరించడం ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ జెండాను గ్రామ గ్రామాన ఎగిరే విధంగా కృషి చేయవలసిన అవసరం ఉందని... ఈ ఎన్నికలను ప్రతి కాషాయ పౌరుడు సవాల్ తీసుకొని పోరాడవలసిన అవసరం ఉందని నాగేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు.... అనుబంధ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్... తూముల శ్రీనివాస్ రావుల వేణు... హుజురాబాద్ మునిసిపల్ మాజీ కౌన్సిలర్ పైళ్ల వెంకటరెడ్డి... నల్ల సుమన్ బురగాల సారయ్య... కొలిపాక వెంకటేష్... అలాగే జిల్లా మరియు పట్టణ పదాధికారులు... శక్తి కేంద్రాల ఇన్చార్జులు... వివిధ మూర్చాలకు చెందిన నాయకులు కార్యకర్తలు... పార్టీ శ్రేణులు.. బూత్ అధ్యక్షులు... కార్యకర్తలు ఈ ముఖ్యమైన సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## తెలంగాణ పిసిసి వైస్ ప్రెసిడెంట్ గా బండి రమేష్ నియామకంపై శేరి సతీష్ రెడ్డి శుభాకాంక్షలు..

**కూకట్పల్లి, మే 10(ప్రజాతీర్పు)**



కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పిసిసి) వైస్ ప్రెసిడెంట్ గా నియమించబడిన సందర్భంగా, నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం బండి రమేష్ ను స్వయంగా కలుసుకుని శాలువాతో సన్మానించిన శేరి సతీష్ రెడ్డి, ఆయన చేసిన కృషిని ప్రత్యేకంగా ప్రస్తావించారు.బండి రమేష్ కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేస్తూ, అత్యల్ప సమయంలోనే నియోజకవర్గ సమస్యలను పరిష్కరించడం, ప్రజల పట్ల తక్కువ సమయంలోనే గొప్ప విశ్వాసాన్ని ఏర్పరచడం, మరియు పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని గుర్తించి, తెలంగాణ పిసిసి అధిష్టానం వారు ఆయనను వైస్ ప్రెసిడెంట్ గా నియమించడం ఎంతో అభినందనీయమైన విషయం అన్నారు. ప్రతి రోజూ నియోజకవర్గంలో పాదయాత్ర చేసి, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఆయన చూపిన చొరవ ప్రశంసనీయమే కాదు, గతంలో నియోజకవర్గంలో పోటీ చేసిన ఇతర నాయకులు ఓటమి అనంతరం స్థానికంగా నిలదొక్కుకోలేకపోయారన్నారు. కానీ ఇక్కడ సమస్యలపై తిరుగుబాటు చేయడమే కాకుండా, బండి రమేష్ ప్రజల నమ్మకాన్ని నిలుపుకోవడంలో అభినందించదగినవారన్నారు. అయన చేసిన కృషిని, ప్రజలపై చూపిన ప్రేమ, మరియు పార్టీని బలోపేతం చేయడంలో ఆయన ఎప్పటికప్పుడు దారి చూపారన్నారు. నియోజకవర్గంలో బండి రమేష్ స్థానిక సమస్యలు, అభివృద్ధి పనులపై చేస్తున్న కృషి తో ప్రతిపక్షాలు దిక్కుతోచని పరిస్థితుల్లో పడ్డాయని అన్నారు. ఇలాంటి సమయంలో, బండి రమేష్ మరింత ఉన్నతమైన పదవులను పొందాలని, ఆయన నాయకత్వంలో కూకట్పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయవంతంగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. తన నాయకత్వంలో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా పని చేయాలని, మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. రాబోయే కాలంలో మరిన్ని ఉన్నత పదవులు, గొప్ప విజయాలు బండి రమేష్ కి అందాలని ఆశిస్తూ, ఆయనతో కలిసి కూకట్పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు ప్రతాపరెడ్డి, మేకల మైకెల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రకాష్, మార్కెట్ కమిటీ సభ్యులు ఫణీంద్ర కుమార్, మాజీ వైస్ ప్రెసిడెంట్ రేష్మ, బాలాజీ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు...

## ఈవీ శ్రీనివాసరావుకు కాంగ్రెస్ పార్టీలో కీలక పదవి

### వరంగల్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో హర్షాతిరేకం

**(అరకాల అజయ్ కుమార్, ప్రజా తీర్పు విలేఖరి ) భీమదేవరపల్లి, జూన్ 10**



హనుమకొండ జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత ఈవీ శ్రీనివాసరావుకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీలో ప్రధాన కార్యదర్శిగా కీలక పదవి లభించడంతో ఆయన అభిమానుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాలో కూడా ఆయన అభిమానులకు ఆనందం అవధులు లేకుండా పోతోంది ఈవీ శ్రీనివాసరావుకు ఈ పదవి రావడం వరంగల్ జిల్లా మంత్రులు శ్రీమతి కొండా సురేఖ, శ్రీమతి సీతక్క, జిల్లా కాంగ్రెస్ ప్రముఖులు, ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు, కేంద్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యులకు ఈవీ శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలుపగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం తాను నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో, నగర మున్సిపాలిటీ ఎన్నికల్లో, గెలుపొందిన ధ్యేయంగా పని చేస్తానని శ్రీనివాసరావు స్పష్టం చేశారు తనను అభినందించిన బంధుమిత్రులకు ఆయనే సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు

## హిందూ ధర్మాన్ని, సంస్కృతిని సంరక్షించిన వీరుడు చత్రపతి శివాజీ

### ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రముక్ జిన్నా సత్యనారాయణ రెడ్డి

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ జూన్ 10)**



హిందూ ధర్మాన్ని సంస్కృతిని హిందూ సమాజాన్ని సంరక్షించిన వారిలో అగ్రగన్యుడిగా పేరు గాంచిన వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని, క్షత్రియ రాజులందరికీ అధిపతిగా శివాజీ నీ కీర్తించారని , ఆ క్రమంలోనే చత్రపతి బిరుదులు ప్రధానం చేశారని , చక్రవర్తి అయిన శివాజీ మహారాజ్ పట్టాభి శక్తుడైన జేష్ట శుద్ధ త్రయోదశి నాడు హిందూ సామ్రాజ్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రముక్ జిన్నా సత్యనారాయణ రెడ్డి తెలిపారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరీంనగర్ నగరశాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని వైశ్య భవన్లో హిందూ సామ్రాజ్య దినోత్సవ కార్యక్రమం జరిగింది. సమావేశానికి ముఖ్య వక్త హాజరైన ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక దినోత్సవాన్ని హిందూ సామ్రాజ్య దినోత్సవం గా ఎందుకు జరుపుకుంటున్నామో తెలుసుకోవాలంటే ప్రతి ఒక్కరికి శివాజీ పట్టాభిషేకానికి ముందు, తర్వాత చరిత్ర తెలియాలన్నారు. మొగలులు, నిజాములు, ఆదిల్ షా ల పాలన లో భారతీయులు , ప్రత్యేకించి హిందువులు మహిళలపై అత్యాచారాలు, భయంకరమైన ఊచకోతలను, విధ్వంసాలను చవిచూశారని తెలిపారు. బలవంతపు మతమార్పిడులు, వనరుల దోపి డి , భూముల ఆక్రమణ, దేవాలయాల ధ్వంసం , సాంస్కృతిక స్థలాల విధ్వంసం, ఇస్లామిక్ షారియా చట్టం అమలు అప్పటి భారత దేశంలో ఎక్కడ చూసినా సర్వసాధారణ మై పోయిన దృశ్యాలేనన్నారు. భారతదేశంలోని అత్యధిక భూభాగం దురాక్రమణదారుల చేతిలోకి వెళ్లిపోయి , హిందువులు సమస్తం కోల్పోయిన సందర్భమది . తమ సామర్థ్యం, తమ బలం , తమ ధర్మ మార్గం అన్నింటి పైన నమ్మకం కోల్పోయిన హిందువులలో ఆత్మస్థైర్యాన్ని నింపిన ఏకైక నాయకుడు చత్రపతి శివాజీ మహారాజ్ అన్నారు. హిందూ అస్తిత్వం తుడిచిపెట్టుకుపోతుందన్న దశలో శివాజీ నేతృత్వంలో మరాఠా సామ్రాజ్యం నిలబడిందన్నారు. బలమైన శత్రువులను సైతం ఓడించి హిందువు నిలబడగలడు చత్రపతిగా సామ్రాజ్యాన్ని , పరిపాలించగలడు అని శివాజీ నిరూపించారని తెలిపారు. ముస్లిం దురాక్రమణదారుల పాలనను అంతం చేసి , హిందూ సామ్రాజ్యాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా శివాజీ మహారాజ్ స్థాపించిన సామ్రాజ్యపు లక్ష్యం కొనసాగిందన్నారు. భారత చరిత్రను ఇస్లామికరించే ప్రయత్నాన్ని తిరగరాసింది శివాజీ యే అన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ హిందువుల ఆత్మగౌరావా న్ని, సంస్కృతిని పునరుద్ధరించారని తెలిపారు. ఏ దేశం నుంచైనా దాని సాంస్కృతిని , ధర్మాన్ని తొలగించడం సాధ్యం కాదని , ఆత్మగౌరవాన్ని తొలగించడం అసాధ్యమన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ మనకు నేర్పింది ఏమిటంటే. విదేశీ దురాక్రమ దారులు మన ఆత్మగౌరం మీద దాడి చేస్తే మనం కచ్చితంగా స్పందించాలి , బానిసత్వపు సంకెళ్లను తుడిచివేయాలి, మన ఆత్మ గౌరవాన్ని పునరుద్ధరిం చుకోవాలి. అందుకే శివాజీ మహారాజ్ మనకు ఆదర్శం , హిందూ ధర్మాన్ని పరిరక్షించడానికి తను చేసిన కృషి వల్లనే ఆయన మనకు ఎప్పుడూ గుర్తుండిపోతారని తెలిపారు. శివాజీ అంటే పరాక్రమం, వీరత్వం , యోజన , ధర్మబద్ధ పరిపాలన, సాహసం , ధైర్యం, శక్తి , బుద్ధి, అసాధారణ నాయకత్వమన్నారు.శివాజీ తను జీవించి ఉన్న కాలం లోని అనేకమంది వీరులకు సాటి రాజులకు ప్రేరణ, అది నేటికీ కూడా అనేక దేశాల వారికి శివాజీ ఆదర్శం, అది వియత్నాం లాంటి దేశాలకు కావచ్చు లేదా ఇజ్రాయిల్ లాంటి దేశాలకు కావచ్చు అన్నారు. శివాజీ గొప్ప శిష్యుడుగా కూడా కనబడతారని, అతనికి మొదటి గురువు తన తల్లి అయిన జిజియా మాత, శారీరక రాజకీయ యుక్తులను నేర్చుకున్నవి దాదాబాయి కొండదేవ్ దగ్గర, ఆధ్యాత్మిక మైన విషయాలను సమర్థరామదాసు,భక్తతుకారం వద్ద నేర్చుకొని తన దైన శైలిలో హిందూ ధర్మానికి కొత్త జీవాన్ని ఇచ్చిన మహెూన్నత వ్యక్తి చత్రపతి శివాజీ మహారాజ్ అని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. కష్టపడి రాజ్యాన్ని కేవలం ఒక ధర్మకర్తగా కాషాయ ధ్వజానికి ప్రతినిధిగా పరిపాలన కొనసాగించి తనకంటూ ఏమి ఆలోచించని స్వార్థం లేని గొప్ప మహా నాయకుడు చత్రపతి శివాజీ. అని, సంపాదించుకున్న స్వరాజ్యాన్ని తన గురువైన సమర్థ రామదాసు చరనాల వద్ద తృణప్రాయంగా సమర్పించిన గొప్ప త్యాగమూర్తి శివాజీ అన్నారు . ప్రధానంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రతి ఏటా జరిపే ఆరు విశిష్ట పండుగలలో హిందూ సామ్రాజ్య దినోత్సవం కూడా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు..ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పారా ఒలింపిక్ పతక విజేత జాతీయ అవార్డు గ్రహీత వన్నెల అంజనా రెడ్డి మాట్లాడుతూ నేటి దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్న అనేకమంది నాయకులకు శివాజీయే ఆదర్శమని, మొన్న జరిగిన ఆపరేషన్ సింధూర్ వెనుక శివాజీ యుద్ధ రణ తంత్రమే దాగి ఉందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరినగర్ విభాగ్ సహ సంఘచాలకులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, జిల్లా సంఘచాలక్ . సిపి దుర్శెట్టి నిరంజనాచారి, నగర కార్యవాహ చామ మహేశ్వర్ ఇతర కార్యకర్తలు, నగర పుర ప్రముఖులు పాల్గొన్నారు

# పటాన్చెరు నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా తీర్చిదిద్దడమే నా ధ్యేయం..

- పటాన్చెరులో అంగరంగ వైభవంగా పదో తరగతి ప్రతిభావంతులకు నగదు పురస్కారాల పంపిణీ కార్యక్రమం

**పఠాన్ చేరు ప్రజాతీర్పు ప్రతినిధి**

పటాన్చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ ఫంక్షన్ హాలులో.. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి వార్షిక ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులకు నగదు పురస్కారాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కుమార్, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై.. పురస్కారాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో.. జిల్లా కలెక్టర్ క్రాంతి మాట్లాడుతూ.. పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహిస్తూ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపిన వెంటనే సంతోషం వ్యక్తం చేసి.. కార్యక్రమానికి హాజరు కావడం జరిగిందని తెలిపారు. తాను విద్యార్థి దశలోనే కలెక్టర్ కావాలన్న లక్ష్యం ఏర్పరచుకొని.. అందుకు అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకుని.. లక్ష్యాన్ని సాధించానని విద్యార్థులకు వివరించారు. లక్ష్య సాధనలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కోవడంతోపాటు.. నిరాశ నిస్పృహాలు సైతం ఎదురయ్యాయని తెలిపారు. ప్రతి విద్యార్థి జీవితంలో లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని.. అప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహించడం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి సబ్జెక్టును ఇష్టపడి చదువుతూ.. బలమైన పునాది ఏర్పరచుకోవాలని కోరారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ అనేది అత్యంత కీలకమని.. దీని ఫలితాల ఆధారంగానే మనం ఏం సాధించాలనుకున్నామో స్పష్టత లభిస్తుందన్నారు. విద్యార్థి లక్ష్యసాధనలో ఉపాధ్యాయులు మెంటర్ పాత్ర పోషించాలని.. తల్లిదండ్రులు ప్రతి అడుగులో తోడుగా నిలవాలని కోరారు. పటాన్చెరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి.. విద్యార్థుల సంక్షేమానికి స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి చేస్తున్న సేవలను ఆమె ప్రశంసించారు. ప్రధానంగా పదవ తరగతి పరీక్షల సమయంలో



విద్యార్థులలో మానసిక ధైర్యం పెంపొందించేందుకు వ్యక్తిత్వ వికాస నిపుణులచే మోటివేషనల్ తరగతులతో పాటు, పరీక్ష సామాగ్రి అందించడంతోపాటు ఫలితాలు వెలువడిన అనంతరం నగదు పురస్కారాలు పంపిణీ చేయడం ప్రశంసనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ఇటీవల 30 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు సమాజంలోని అన్ని అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. బీహార్ రాష్ట్రంలోని.నిరుపేద కుటుంబం నుండి వచ్చిన తాను ఐపీఎస్ సాధించాలన్న లక్ష్యంతో విద్యార్థి దశ నుండే ప్రణాళికాబద్ధంగా చదువుతూ లక్ష్యాన్ని సాధించానని తెలిపారు. కల కలగా మిగిలిపోకూడదని.. దాని సాధనకు నిరంతర కృషి అవసరమని తెలిపారు. పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మినీ ఇండియా గా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో అత్యధిక శాతం నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్న లక్ష్యంతో.. గత దశాబ్ద కాలంగా ప్రతి ఏటా పదవ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణులచే మోటివేషనల్ తరగతులు నిర్వహించడంతోపాటు పరీక్షల సమయంలో పరీక్ష సామాగ్రిని అందిస్తూ వారికి తోడుగా నిలుస్తున్నామని తెలిపారు. పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన. విద్యార్థినీ విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేస్తూ వారిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ పాఠశాలలకు చెందిన 450 మంది విద్యార్థులకు మొదటి బహుమతి 3 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి రెండు వేల రూపాయలు, తృతీయ బహుమతి ఒక వెయ్యి రూపాయల చొప్పున తొమ్మిది లక్షల రూపాయల నగదు పురస్కారాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులోనూ. విద్యార్థులకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. నిరుపేద కుటుంబాల నుండి వచ్చిన వ్యక్తులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి నేడు కలెక్టర్లుగా, ఐపీఎస్ అధికారులుగా ఉద్యోగాలు సంపాదించి ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారని తెలిపారు. నేటి తరం యువత పెడదారి పట్టకుండా జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని అభిలాషించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు నగదు పురస్కారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రీనివాస్.. వివిధ అంశాలపై విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## రైల్వే మూడవ లైన్ పనులు నడుస్తున్నసందర్భంగా బెల్లంపల్లి న ప్రజల ఇబ్బందులు

**మంచిర్యాల జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 10**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కొత్త బస్టాండ్ లోనీ %వీజూ×ఖ% పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ కాగజ్ నగర్ నుంచి బెల్లంపల్లి వరకు రైల్వే మూడవ లైన్ పనులను నడుస్తున్న కారణంగా బెల్లంపల్లి ప్రజలు హైదరాబాద్ కు వెళ్లాలంటే నాన ఇబ్బందులు పడాల్సిన అవసరం ఏర్పడ్డది కావున బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలను దృష్టిలో పెట్టుకొని బెల్లంపల్లి నుండి భాగ్యనగర్ ట్రైంలో 3 గంటల ప్రాంతంలో బెల్లంపల్లి కొత్త బస్టాండ్ నుండి మంచిర్యాల రైల్వే స్టేషన్ వరకు ఒక బస్సులో నడిపించాలని మంచిరాల బస్ డిపో డిఎం గారికి అదేవిధంగా బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి గారికి ప్రజల తరఫున ఎంసిపిఐయూ పార్టీ విజ్ఞప్తి చేస్తుంది. రెక్కడితే గాని డొక్కాడని నిరుపేదలు బెల్లంపల్లి నియోజకవర్గం లో చాలామంది ఉన్నారు బస్సులలో హైదరాబాద్ వెళ్దామంటే చార్జీలు పెట్టలేని పరిస్థితి, బెల్లంపల్లి నుండి మంచిర్యాలకు వెళ్లి భాగ్యనగర్ ట్రైన్ ఎక్కుదామంటే ఉదయం పూట అడ్డగోలుగా ఆటో కిరాయిలు ఎంగేజ్ తీసుకోపోయే పరిస్థితి ఏర్పడుతోంది కావున బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఏడు మండలాల ప్రజలకు సహకరించాలని %వీజూ×ఖ% పార్టీ విజ్ఞప్తి చేస్తుంది, ఈ కార్యక్రమంలో తోగరి రాహుల్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పట్టణ,వార్డ్, క్లస్టర్ బాధ్యులతో సమావేశం

**నర్సంపేట జూన్ 10 (ప్రజా తీర్పు)**



బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగల్లి వెంకట్ నారాయణ గౌడ్ అధ్యక్షతన సిటిజెన్ క్లబ్ లో నర్సంపేట పట్టణ వార్డు ముఖ్యులు, క్లస్టర్ బాధ్యులతో పార్టీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర రైతు సమన్వయ మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడారు నర్సంపేట మున్సిపాలిటీని అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ పార్టీ మాత్రమే.. మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధులతోనే నర్సంపేట పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నవి.. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలను నెరవేర్చలేదు. రేవంత్ రెడ్డి సర్కార్ పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు స్థానిక కాంగ్రెస్ నాయకుల అరాచకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలి.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచిన మున్సిపాలిటీ అభివృద్ధికి ఒక రూపాయి నిధులు కూడా తీసుకురాలేదు.. అశాస్త్రీయంగా గ్రామాలను మున్సిపాలిటీలో కలిపారు ప్రజలతో ఎలాంటి అభిప్రాయం తీసుకోలేదు రాజకీయంగా ఎదుర్కోలేక కుట్ర పూరితంగా వార్డుల విభజన చేసారు. ప్రజల అభిప్రాయాలకు భిన్నంగా వార్డుల విభజన జరిగింది.వార్డుల వారీగా కేటాయించిన ఓటర్ల సంఖ్యలో తీవ్ర వ్యత్యాసం కనిపిస్తుంది. అధికారులు,అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు లోను కాకుండా విభజనను పునఃసమీక్షించి శాస్త్రీయ పద్ధతిలో వార్డుల విభజన జరగాలని కోరుతున్నాము. నిజమైన పేదలకు అర్హులకు సంక్షేమ పథకాలు అందడం లేదు, పేదలను మభ్యపెట్టి లబ్ధి పొందాలనుకుంటున్నారు భవిష్యత్తులో పార్టీ కార్యకర్తలు నాయకులు సమిష్టిగా కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లెక్కల విద్యాసాగర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, క్లస్టర్ బాధ్యులు మోతే జయపాల్ రెడ్డి,మచ్చిక నరసయ్య,బండి రమేష్ ,రాంప్రసాద్,కడారి కుమారస్వామి,బండి ప్రవీణ్,పట్టణ ప్రధాన కార్యదర్శి వెన్నుముద్దల శ్రీధర్ రెడ్డి,మహిళా విభాగం అధ్యక్షురాలు వాసం కరుణ,మాజీ కౌన్సిలర్స్,పట్టణ కమిటీ బాధ్యులు,వార్డు అధ్యక్షులు,యూత్ నాయకులు పాల్గొన్నారు..

## ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**ప్రజాతీర్పు ప్రతినిధి, రామడుగు జూన్ 10**

రామడుగు మండలం చిప్పకుర్తి, రామచంద్రపూర్ గ్రామాలలో జరుగుతున్న గౌడ కులస్తుల ఆరాధ్య దైవం రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం మంగళవారం హాజరై రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు ఎమ్మెల్యేను సాదరంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామస్తులతో ముచ్చటించి ఆలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ లైట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాజా



మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్, పార్టీ మాజీ అధ్యక్షులు బొమ్మరవేణి తిరుపతి ముదిరాజ్, పులి ఆంజనేయులు గౌడ్, తడగొండ హనుమంతు, గౌడ కులస్తులు తదితరులున్నారు.

## రైతులకు చేయూత అందిస్తాం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి పి వెంకటేష్ జూన్ 10**

మంచిర్యాల జిల్లాలో పంట సాగుకు అన్ని విధాలుగా చేయూత అందిస్తామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు కలెక్టరేట్లో ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు జిల్లా వ్యవసాయ అధికారి కల్పన లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి తో కలిసి వానకాలం వ్యవసాయ సాగు సంసిద్ధత సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాన కాలంలో పంట సాగులో రైతులకు అవసరమైన మెలుకువలు అందించడంతో పాటు సాగునీరు పంట రుణాలు ఎరువులు విత్తనాలు ఇతర అన్ని సదుపాయాలు సమకూర్చి చేయూత అందిస్తామన్నారు పౌల్ట్రీ డైరీ ఫారాలు చేపల పెంపకం పట్టు పరిశ్రమ పెరటి కోళ్ల పెంపకం ఇతర అంశాలపై అర్హులైన పాడి రైతులకు ప్రభుత్వ పథకాల కింద అవకాశం ఉన్న రాయితీ రుణాలు అందించనున్నట్లు వెల్లడించారు పంట రుణాలు వ్యవసాయదారులు సూక్ష్మ చిన్న మధ్య తరహా రుణాలను అర్హులైన లబ్ధిదారులకు అందించి రైతులను అభివృద్ధి విషయంలో ప్రోత్సహించ నున్నట్లు తెలిపారు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లాలో యూరియా ఎరువులు వరి పత్తి విత్తనాలు సరిపడా



అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ వెల్లడించారు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన గోనె సంచులు తార్పాలెం కవర్లను సమకూర్చినట్లు తెలిపారు మొక్కజొన్న కొనుగోలు కోసం జిల్లాలో మూడు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ రైతులు మొదటి పంటలో దొడ్డు రకం సన్న రకం వరి ధాన్యాన్ని సాగు చేసుకోవచ్చన్నారు రెండవ పంట సమయంలో పంట మార్పిడి విధానాన్ని అవలంబించి వాణిజ్య ప్రత్యామ్యాయం పంటలు సాగు చేయాలని సూచించారు అధిక దిగుబడితోపాటు భూసారం పెంపొందుతుందని తెలిపారు నిషేధిత నకిలీ విత్తనాలు మందులు వినియోగించవద్దని సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలని తెలిపారు, అర్హత గల ప్రతి రైతుకు రాయితీ రుణాలు అందించేందుకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు ఆ దిశగా బ్యాంకర్లు సహకరించాలని తెలిపారు గోదాము పశువైద్య శాల ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వానికి నివేదికలు పంపించినట్లు చెప్పారు. ఈ సంవత్సరం సన్న రకం వడ్లు సాగు చేసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరతో పాటు 500 బోనస్ అందించనున్నట్లు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్షట్ పేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేమ్ చంద్ అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ ప్రతినిధి సింగతి మురళి మండల వ్యవసాయ అధికారులు మార్కెట్ కమిటీ ప్రతినిధులు బ్యాంక్ అధికారులు ఫెర్టిలైజర్ షాపుల యజమానులు రైతులు పాల్గొన్నారు



## ప్రధాని మోడీకి పోస్ట్ కార్డులు పంపిణీ

**బీసి మండల్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని వినతి**

**ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి దండే భూమన్న 10 జూన్ 2025**

మంచిర్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గరలో ఉన్న పోస్ట్ ఆఫీస్ లో బీపీ మండల కమిషన్ సిఫారసులు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రధాన మోడీకి పోస్ట్ కార్డులు పంపిస్తు నాయకులు మాట్లాడుతూ 1978లో అప్పటి జనాభా ప్రభుత్వం బీసీలకు న్యాయం చేకూర్చాలని ఉద్దేశంతో బీపీ మండల కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది 1978లో కమిషన్ వేస్తే 1980 లో 40 అంశాలతో కూడిన నివేదిక ఇవ్వడం జరిగింది అని వేదిక ఇచ్చి 40 సంవత్సరాలు దాటుతున్న ఒక్క అంశం మినహా విగత సిఫారసులు ఒకటి అమలు చేసిన దాఖలాలు లేకపోవడం అంటే ఇది బీసీలపై వివక్షగా భావిస్తున్నాం ఇప్పటికైనా మండల కమిషన్ సిపి సిఫారసుల పై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించి పరిష్కరించి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకటయ్య జిల్లా కార్యదర్శి శాఖ పూరి భీమ్ సెన్ చేలిమల అంజన్న వేముల అశోక్ కీర్తి బిక్షపతి అంకం సతీష్ చేనవేణి శంకర్ గగ్గూరి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ ద్వారా రైతులకు అవగాహన

**ప్రజాతీర్పు ప్రతినిధి, రామడుగు జూన్ 10**

సంపన్న రైతు దేశానికి గర్వ కారణం అనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మే 29 నుండి జూన్ 12 వరకు 15 రోజులు నిర్వహిస్తున్న వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ అనే కార్యక్రమంలో భాగంగా 13వ రోజు అయిన మంగళవారం రామడుగు మండలం వెదిర గ్రామంలో వ్యవసాయ అనుబంధ రంగాలలో నూతన సాంకేతిక పరిజ్ఞానం, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి శాస్త్రవేత్తలు నేరుగా రైతులకు అవగాహన కల్పించారు. రామడుగు మండల వెదిర మరియు వెలిచాలా గ్రామ రైతులతో కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట మరియు వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, పశు సంవర్ధక శాఖల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి డా. ఎన్ శ్రీనివాస్ రావు(ఎన్ ఎ ఎ ఆర్ ఎం), డా. శ్రీధర్ (ఐ ఐ ఆర్ ఆర్), ప్రధాన శాస్రవేత్త శ్రీనివాస్ రెడ్డి (ఎస్ఎంఎస్, కెవికె, జమ్మికుంట), సస్యరక్షణ శాస్త్రవేత్త ప్రియదర్శిని (ఎడిఎ), మండల వ్యవసాయాధికారిని త్రివేదిక, వ్యవసాయ విస్తరణ అధికారులు గోవర్ధన్, సంపత్ ప్రజా ప్రతినిధులు, వెదిర వెలిచాలా గ్రామ రైతులు తదితరులు హాజరయ్యారు.



## రైతులకు అవగాహన సదస్సు

**నర్సంపేట జూన్ 10( ప్రజా తీర్పు)**

ఖానాపూర్ మండల కేంద్రంలో ప్రొ.జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,కలెక్టర్ శ్రీమతి సత్యశారద పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్ లో నాట్లు బాగా ఆలస్యంగా వేయడంతో ఖానాపూర్ మండలంలో ధాన్యం కోతకు ఆలస్యంగా వస్తుందని తద్వారా అకాల వర్షాలతో రైతులు నష్టపోతున్నారని, కొనుగోలు కేంద్రాలలో కూడా ఇబ్బందులు జరుగుతున్నాయని అన్నారు.వీటిని అధిగమించాలంటే ఖరీఫ్ సీజన్ లోనే నాట్లు ముందుగా వేసి పంటలను ముందుకు జరిపి వేయాలని రైతులను కోరారు.జూలై మొదటి వారంలో నాట్లు వేసేందుకు అనుగుణంగా సాగునీటిని విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ అల్దాస్ జనయ్య ,మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ప్రధాని మోడీకి పోస్ట్ కార్డులు పంపిణీ

- బీపీ మండల్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని వినతి

**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 10**

మంచిర్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గరలో ఉన్న పోస్ట్ ఆఫీస్ లో బీపీ మండల కమిషన్ సిఫారసులు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రధాన మోడీకి పోస్ట్ కార్డులు పంపిస్తు నాయకులు మాట్లాడుతూ 1978.లో అప్పటి జనాభా ప్రభుత్వం బీసీలకు న్యాయం చేకూర్చాలనె ఉద్దేశంతో బీపీ మండల కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది 1978.లో కమిషన్ వేస్తే 1980 లో 40 అంశాలతో కూడిన నివేదిక ఇవ్వడం జరిగింది అని వేదిక ఇచ్చి 40 సంవత్సరాలు దాటుతున్న ఒక్క అంశం మినహా విగత సిఫారసులు ఒకటి అమలు చేసిన దాఖలాలు లేకపోవడం అంటే ఇది బీసీలపై వివక్షగా భావిస్తున్నాం ఇప్పటికైనా మండల కమిషన్ బిపి సిఫారసుల పై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించి పరిష్కరించి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకటయ్య జిల్లా కార్యదర్శి శాఖ పూరి భీమ్ సెన్ చేలిమల అంజన్న వేముల అశోక్ కీర్తి బిక్షపతి అంకం సతీష్ చేనవేణి శంకర్ గగ్గూరి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు



## లక్షట్ పేట లో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాల కళాశాల భవనాలను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

**మంచిర్యాల జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 10**

మంచిర్యాల నియోజకవర్గం లక్షెట్టీపేట్ మున్సిపాలిటీ లో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాల, కళాశాల భవనాల పనులను పరిశీలించిన మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అనంతరం సంబంధిత అధికారులతో మరియు ఉపాధ్యాయులతో, పూర్వ విద్యార్థులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, మాట్లాడుతూ పాఠశాలను మరియు కళాశాలను ఈనెల 12.వ తేదీన ప్రారంభిస్తామని చెప్పారు..ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొనగలరని కోరారు.. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య, సంబంధిత అధికారులు , తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..




## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుకకొరత:సిపిఎం జిల్లా కార్యదర్శి

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్ జూన్ 10**

రాజన్న సిరిసిల్ల పట్టణంలో ఇంద్ర మహిళ నిర్మాణానికి ఇసుక ధర రోజు రోజుకు పెరుగుతూ ఉండడంతో పేద ప్రజల నడ్డి విరుస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ అన్నారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని అమృత్ లాల్ శుక్ల కార్మిక భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ పథకంలో భాగంగా ఇంటి స్థలం ఉన్న వాళ్లకు ఐదు లక్షల రూపాయలు ఇల్లు నిర్మాణానికి అందిస్తుండ సిరిసిల్ల పట్టణంలో 700 పై చిలుకు ఇల్లు నిర్మాణాలు ప్రారంభం చేపట్టారు.

ఒకేసారి అందరూ నిర్మాణం ప్రారంభించడం వలన ఇసుక కొరత తీవ్రంగా తీవ్రంగా నెలకొంది అన్నారు. 1500 ట్రాక్టర్ ఉన్న రేటును మూడు వేల నుండి 4 వేలకు టాక్టర్ ఇసుక అమ్ముతున్నారు.గత 15 రోజులు నుండి ప్రభుత్వం ఇసుక సప్లై కి చేయకపోవడం మూలంగా ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇసుక కొరత లేకుండా వారానికి మూడు రోజులు ఇసుక పంపిణీ చేస్తేనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి అవుతుందన్నారు.వర్షాలు బాగా పడి మానేరు వాగు ప్రయాహిస్తే మానేరు నుండి ఇసుక తీయడం నిలిచిపోయింది అన్నారు.ఫలితంగా ప్రభుత్వం దసరా వరకు పూర్తి చేయాలనుకున్న నిర్మాణాలు పూర్తి కాకుండా ఆగిపోతాయి అన్నారు.ఇసుకను అక్రమంగా తరలించకుండా అక్రమ దారులపై పీడీ యాక్ట్ కేసు లు నమోదు చేయాలి టాక్టర్ ఇసుక ధర 1500 మించకుండా ప్రభుత్వం ధరలను నియంత్రించాలన్నారు.లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ,మల్లారం ప్రశాంత్, మిట్టపల్లి రాజమల్లు లు పాల్గొన్నారు.



## అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు చర్యలు తీసుకోండి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్10(ప్రజాతీర్పు):**

జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను చేపట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, అటవీ, విద్యుత్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మారుమూల గిరిజన, అటవీ ప్రాంతాల్లో రహదారులు, వంతెనలు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పన కోసం శాఖలు అటవీశాఖకు ప్రపోజల్స్ పంపించాలని సూచించారు. అభివృద్ధి పనులకు అటవీశాఖ నుంచి ముందస్తు అనుమతులు పొందాల్సిన అవసరం ఉందని, ప్రతి శాఖ పరస్పర సమన్వయంతో కార్యాచరణరూపొందించుకోవాలని తెలిపారు. విద్యుత్ లైన్‌ల ఏర్పాటుకు పరివేష్ పోర్టల్ ద్వారా అనుమతులు పొందాలని అధికారులకు స్పష్టంగా తెలిపారు. చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన మార్గదర్శకాలను ఇతర శాఖలకు అటవీశాఖ వేగంగా పంపించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా అటవీ అధికారి నాగిని భాను, ఆర్డీఓ రత్నాకళ్యాణి, సంబంధిత శాఖల ఇంజినీరింగ్, రెవెన్యూ, విద్యుత్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా డీసీసీ కార్యాలయంలో జరిగిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్. ( శరత్ రావు - కరీంనగర్, జూన్ 10 )

# ఘనంగా జరిగిన కవ్వంపల్లి పుట్టినరోజు వేడుకలు

**( ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ జూన్ 10 )**



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపించారు. అనాథలు, వికలాంగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఎస్సీ సెల్ నాయకులు అస్తపురం రమేష్ ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీ వద్ద కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అలాగే. కాంగ్రెస్ ఎస్టి సెల్ ఆధ్వర్యంలో చింతకుంట శాంతినగర్ స్టేజి వద్ద కేక్ కటింగ్ చేశారు. మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు వెన్నం రజిత రెడ్డి ఆధ్వర్యంలో మార్కెట్ రోడ్డు లోని వెంకటేశ్వర టెంపుల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, ఆల్ ఫోర్ సంస్థల చైర్మన్ ఎమ్మెల్సీ అభ్యర్థి వి నరేందర్ రెడ్డి తో పాటు పలువురు నేతలు హాజరైనారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, పీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ వెన్న రాజ మల్లయ్య తో పాటు పలువురు నాయకులు హాజరై కేక్ కటింగ్ చేయడం జరిగింది. నగర కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాలబద్రి శంకర్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రిలో పండ్లపంపిణీ చేసిం కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఎస్సి సెల్ కాంగ్రెస్ నేత తంగేళ్ల కిరణ్ ఆధ్వర్యంలో స్థానిక మాతా శిశు ఆసుపత్రిలో కేక్ కటింగ్ చేసి, గర్భిణీ మహిళలకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ జీడి రమేష్ ఆధ్వర్యంలో కారా?నా గడ్డ వృద్ధాశ్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షులు కొర్వి అరుణ్ కుమార్ హాజరై కేక్ కటింగ్ చేసి వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. డిసిసి మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి తాజ్, మైనారిటీ నాయకులు లయీక్ ఆధ్వర్యంలో కరీముల్లా షా దర్గాలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడంతోపాటు కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఇందిరా చౌక్ వద్ద నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ ను డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ స్వయంగా కట్ చేయడం జరిగింది.కరీంనగర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల కృపా సాగర్ ఆధ్వర్యంలో పద్మనగర్ డిసిసి కార్యాలయం ముందు గల భవిత అనాధ ఆశ్రమంలో కేక్ కటింగ్ పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సత్తు మల్లేశం వెన్న రాజమల్లయ్య కొరివి అరుణ్ కుమార్ మాట్లాడుతూ మానకొండూరు నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదం అభిమానంతో ఎమ్మెల్యేగా గెలుపొందిన కవ్వంపల్లి సత్యనారాయణ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా పార్టీ శ్రేణులను ఆదరిస్తూ ఎప్పటికప్పుడు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తూ ఈ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పెద్దదుక్కుగా నిలవడం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం బలోపేతం కోసం కృషి చేయడం జరిగిందని పేర్కొన్నారు. సత్యనారాయణ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉంటూ అటు ప్రజలకు ఇటు కాంగ్రెస్ పార్టీకి సేవలందించడంతోపాటు మరెన్నో అత్యుత్తమ పదవులు చేపట్టాలని నిండు మనసుతో కోరుకుంటున్నామని అన్నారు.. మానకొండూరు నుండి పద్మనగర్ ఇందిరా గార్డెన్స్ వరకు నియోజకవర్గ కార్యకర్తలతో ర్యాలీగా వచ్చిన డీసీసీ చీఫ్ కవ్వంపల్లి సత్యనారాయణ ఇందిరా గార్డెన్స్ లో జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ ను పార్టీ శ్రేణుల సమక్షంలో కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు, తన పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన వారికి, కార్యక్రమాలు చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో నాయకులు ఎండి తాజ్ గుండాటి శ్రీనివాస్ రెడ్డి వెన్న రాజ మల్లయ్య మడుపు మోహన్ నిహాల్ బొబ్బిలి విక్టర్ కాజా ఖాన్ అబ్దుల్ రెహమాన్ ములకల ప్రవీణ్గంగుల దిలీప్ నెల్లి నరేష్ మామిడి సత్యనారాయణ పెద్ది పెద్ది గారి తిరుపతి కంకణాల అనిల్ కుమార్ గుప్తా కామ్రెడ్డి రాంరెడ్డి కర్ర రాజశేఖర్ చింతల కిషన్ మాదాసు శ్రీనివాస్ జొన్నల రమేష్ మూల జైపాల్ గాలి అనిల్ కుమార్ దన్ను సింగ్ కుర్ర పోచయ్య హస్త పురం రమేష్ ఈశ్వరి ములకల కవిత హస్తపురం తిరుమల హసీనా సముద్రాల అజయ్ యోనా శ్రీరాముల రమేష్ పహాద్ తోట అంజయ్య అమేర్ యనమల మంజుల షబానా ఇమామ్ జ్యోతి రెడ్డి కలీం సుదర్శన్ బషీరుద్దీన్ హనీఫ్ ఇమ్రాన్ సమద్ నవాబ్ హసీనా మాసూమ్ దుబ్బ నీరజ బండి శరణ్య అక్బర్ ఖాన్ కే కరుణాకర్ రెడ్డి ఊరడి లత తదితరులు పాల్గొన్నారు.

## త్రికూట త్రిలింగేశ్వర స్వామి ఆలయ భూమిని రక్షించాలి

### జిల్లా అధికారులకు గ్రామస్థుల ఫిర్యాదు



**ఖానాపురం జూన్ 10 (ప్రజా తీర్పు)**

మండలంలోని ధర్మరావుపేట శివారు బాలుతండ గ్రామంలో గల త్రికూట త్రిలింగేశ్వరస్వామి ఆలయ భూములు ఆక్రమణకు గురికాకుండా హద్దులు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. వరంగల్ జిల్లా కలెక్టర్, జెడ్పిసీఈఓ ,డీపీఓ , పురవాస్తుశాఖ అధికారులకు బాలుతండా వాసులు త్రికూట త్రిలింగేశ్వరస్వామి ఆలయ భూములపై విచారణ జరిపి హద్దులు ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు. ఈసందర్భంగా గ్రామస్థులు బానోత్ బాలక్రిష్ణ ,గుగులోత్ శ్రీను,బోడ వెంకన్న,ఈరు కిషన్ లు మాట్లాడుతూ పురాతన మైన త్రికూట త్రిలింగేశ్వరస్వామి ప్రధాన ఆలయం,కొంత దూరంలో నలు వైపుల ఉప ఆలయాలు ఉన్నాయి. ప్రధాన ఆలయం వదిలి చుట్టుప్రక్కల స్థలం,ఉప ఆలయాలను ఆక్రమించి అక్రమంగా కొంతమంది సాగుచేస్తున్నారన్నారు. ఆలయ భూములను పరిరక్షించాల్సిన అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరించడంతో సుమారు 89 ఏకరాల భూమి అక్రమణకు గురైందని విమర్శించారు. సుమారు1245లో కాకతీయ రాజులు నిర్మించిన శ్రీ త్రికూట త్రిలింగేశ్వరస్వామి ఆలయం ఒకే ఆలయం మూడుదిక్కుల మూడు శివలింగాలు కలిగి ఉండడం దేశంలోనే ప్రత్యేకత స్థానం కలిగి ఉంది.ఆలయం నలువైపుల నాలుగు శక్తి ఉప ఆలయాలు ఉన్నాయి.అక్రమణకు గురైన స్థలంలో ఇటివల నాగదేవత విగ్రహం బయట పడడం విశేషం ఆలయ భూములను కబ్జా చేసి దర్జాగా సాగు చేస్తున్నారన్నారు. రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఆలయ అభివృద్ధికి ఆలయ భూముల పరిరక్షణకు సహకరించాలని స్థానికులు కోరారు. ఈకార్యక్రమంలో బానోత్ బాలక్రిష్ణ , గుగులోత్ శ్రీను ,బోడ వెంకన్న ,తెజావత్ లాలు,తెజావత్ దామోదర్,పిల్లలమర్రి ఈర్య ,భూక్యలాలు గుగులోత్ రమేష్ ,జి.కిషన్ ,జి.రెడ్యా , రామన్న ,టి.రాజెందర్, దెవులా,టి.కాంతి ,మంగ్యా ,అలువాల కిరణ్ కదిరె ఎల్లగౌడ్ తదితరులు ఉన్నారు.



## జగదీశ్వర్ గౌడ్ కి అభినందనలు తెలిపిన యల మంచి ఉదయ్ కిరణ్ టీం సభ్యులు

**శేరిలింగంపల్లి, ప్రజాతీర్పు**

శేరిలింగంపల్లి మియాపూర్ డివిజన్ నుండి యలమంచి ఉదయ్ కిరణ్ మరియు వారి బృందం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా నూతనంగా నియమితులైన జగదీశ్వర్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలసి,శాలువాతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజా సేవలో నిబద్ధత గల నాయకులు జగదీశ్వర్ గౌడ్ అని ఆయన నాయకత్వ భాధ్యతల్లో అదే స్ఫూర్తి తో విజయవంతంగా కొనసాగాలని, తెలంగాణ ప్రజలకు మరింత అంకితభావంతో సేవలందించాలని కోరుకుంటున్నాము అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు .

## బెజ్జంకిలో బిజెపి సంబరాలు



**కొప్పరపు రాజిరెడ్డి ప్రజా తీర్పు ప్రతినిధి బెజ్జంకి**

ప్రధాని మోడీ నాయకత్వంలో 11 ఏండ్లు, కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ మంత్రిగా సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కొలిపాక రాజు ఆధ్వర్యంలో బాణా సంచులు కాల్చే స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు జరిపారు. రాష్ట్ర కిషోర్ మోర్చా కార్యదర్శి ఖర్వేద మైపాల్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రవెల్లి సంపత్ రావు,మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో కేంద్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు బుర్ర మల్లేశం గౌడ్, బోయిన్పల్లి అనిల్ రావు, బండి పెల్లి శ్వేత, తదితర పాల్గొన్నారు.

# హిర ఫౌండేషన్ ఔదార్యం

### బక్రీద్ పండుగ సందర్భంగా పేదలకు ఉచితంగా మాంసం పంపిణీ




**( ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ జూన్ 10)**

నగరంలోని ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ హిర ఫౌండేషన్ కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని పేదలకు ముస్లింలకు బక్రీద్ పండుగ సందర్భంగా ఉచితంగా మాంసం పంపిణీ చేసి ఔదార్యాన్నీ చాటారు. ఈ సందర్భంగా హిర ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి మహమ్మద్ మొహియుద్దీన్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని 80 గ్రామాలతో పాటు, పలు హామ్లెట్ పల్లెల్లో 4,570 కుటుంబాలకు బక్రీద్ పండుగ సందర్భంగా ఉచితంగా ఖుర్బానీ మాంసాన్ని పేదలకు, ముస్లింలకు పంపిణీ చేశామన్నారు. హజ్రత్ ఇబ్రహీం అలైహివ సలాం, హజ్రత్ ఇస్మాయిల్ అలైహివ సలాంలా త్యాగాలకు స్మృతిగా సున్నత్ పై అమలు చేసి, అల్లాహ్ ను మెప్పు పొందాలని, ధనవంతుడు ఖచ్చితంగా ఖుర్బానీ ఇవ్వాలని, అందులోని మాంసాన్ని మూడు భాగాలు చేసి, పేదలకు మాంసాన్ని పంపిణీ చేయాలని మహానియ మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం సెలవిచ్చారని పేర్కొన్నారు. గత రెండు దశాబ్దాలుగా హిర ఫౌండేషన్ ద్వారా కుల మతాలకతీతంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రంజాన్ మాసంలో పేదలకు, అనాథలకు, బియ్యం, వంట సామగ్రి, బట్టలు అందించడం, బక్రీద్ మాసంలో మాంసం , సామాజిక, ఆర్థిక సాయం వంటి సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తోందన్నారు.

# కవ్వంపల్లి జన్మదిన వేడుకలు నిర్వహించిన నాయకులు

**(ప్రజాతీర్పు ప్రతినిధి జమ్మికుంట): జూన్ :10: మంగళవారం:**



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు, మానకొండూరుశాసనసభ్యులు డాక్టర్ కంపల్లి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా మంగళవారం రోజున జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి రమేష్, ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు అనంతరం మానకొండూరు శాసనసభ్యులు కవంపల్లి. క్యాంప్ ఆఫీసులో నిరుపేద పిల్లలకు బుక్కుల పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి. టీ.పీ.సీ.సీ ప్రచార కమిటీ మెంబర్ సాయిని రవి .బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య. మార్కెట్ కమిటీ డైరెక్టర్ మానుపాటి సూర్య. మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తోట స్వప్న. మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్. సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దమల రవి. దొంగల భాస్కర్. మైస మహేందర్ ముర.ళి దొడ్డే సదానందం. పిడుగు భాగ్యలక్ష్మి. ఆడెపు కిరణ్. దొడ్డ శ్రీకాంత్. శివ యూత్ కాంగ్రెస్ నాయకులు ఎం.డి. సజ్జు. పంజాల అజయ్. విన్ను. సన్నీ. రాజ్ కుమార్. దౌలత్ పాషా సందీప్ ఎన్. ఎస్ యు. ఐ. అధ్యక్షులు సుధీర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# రెండో సారి ఎంపీగా గెలిచి చిల్లి గవ్వ తీసుకరాని బండి సంజయ్

- బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్

**(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 10)**




రెండోసారి ఎంపీగా గెలిచి కేంద్ర సహాయ మంత్రి అయి కూడా సంవత్సరం గడిచిన బండి సంజయ్ కేంద్రం నుంచి చిల్లి గవ్వ తేలేదు అని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ హెద్దేవా చేశారు. చల్ల హరిశంకర్ మాట్లాడుతూ ఈజీఎస్, అమృత్ లాంటి ఆన్ గోయింగ్ పథకాల పనులను చూపెట్టి సంబరాల పేరిట అబద్ధాన్ని నిజమని నమ్మించే ప్రయత్నం బీజేపి నేతలు చేస్తున్నారాని, పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎలాంటి అభివృద్ధి చేయకున్న బీజేపీ నేతలు సంబరాలు నిర్వహించడం విడ్డూరంగా ఉందని, బండి సంజయ్ కు చిత్తశుద్ధి ఉంటే కేంద్రం నుంచి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు నవోదయ పాఠశాలలు, సైనిక్ స్కూల్స్ మంజూరు చేయించాలని అన్నారు. వేములవాడ, కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను ప్రసాద్ స్కీంలో చేర్చి అభివృద్ధి చేయాలని, కరీంనగర్ నుంచి తిరుపతికి ప్రతిరోజూ రైలు నడిచేలా చర్యలు తీసుకోవాలని, నిరుద్యోగ యువత ఉపాధి కోసం కేంద్రం నుంచి కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయించాలని అలాగే కరీంనగర్ అభివృద్ధి కోసం 200 కోట్లు మంజూరు చేయించాలని అన్నారు. డంప్ యార్డు తొలగింపుకు ఇస్తామన్న వంద కోట్లు ఏమయ్యాయో చెప్పాలని డిమాండ్ చేశారు. బి.అర్.ఎస్ చేసిన అభివృద్ధిని బీజేపీ తన ఖాతాలో వేసుకోవడం హాస్యాస్పదమని, గతంలో ఐదేళ్లు ఎంపీగా, ప్రస్తుతం కేంద్రమంత్రిగా ఏదాది కాలంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఒక్క రూపాయి నిధులు తేలేదని, మోసం చేసి రెండు సార్లు గెలిచి నయాపైసా అభివృద్ధి చేయని బండి సంజయ్ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని అన్నారు. కేసీఆర్, కేటీఆర్ ను తిట్టి నువ్వు నాయకుడివి అయ్యావని, అవినీతి అనకొండలను పక్కన పెట్టుకొని బండి సంజయ్ అవినీతి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవ చేశారు. అవినీతి పరులు నీ చుట్టూ ఉన్నారు వారిని ముందుగా ప్రక్షాళన చేపట్టాలని, నిన్ను ఓడిగొట్టాలని చూసిన వారిని అందలం ఎక్కిస్తున్నావని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి పాటుపడిన బి.అర్.ఎస్, కేసీఆర్, కేటీఆర్ లపై ఇప్పటికైనా దుష్ప్రచారాలు మానుకోవాలని అన్నారు. బండి సంజయ్ కేంద్రం నుండి ఒక్క రూపాయి కూడా ప్రత్యేక నిధులు తెచ్చి అభివృద్ధి చేయలేదని నిరూపిస్తామణి బిఆర్ఎస్ పార్టీ బహిరంగ చర్చకు సిద్ధం, మీరు సిద్ధమా అని సవాలు విసిరారు. ఇట్టి కార్యక్రమములో కొత్తపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ రుద్రరాజు, కొత్తపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ భూక్య తిరుపతి నాయక్, బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, కరీంనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, బిఆర్ఎస్ పార్టీ నగర మైనార్టీ అధ్యక్షులు షౌకాత్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, ఆరె రవి గౌడ్, జెల్లోజీ శ్రీనివాస్, డివిజన్ల ఇన్చార్జిలు ఎడబోయిన శ్రీనివాసరెడ్డి, నారదాసు వసంతరావు, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు సతినేని శ్రీనివాస్, నాగుల కిరణ్ కుమార్ గౌడ్, నాయకులు మేచినేని పవన్ రావు, నబి తదితరులు పాల్గొన్నారు.



## శనిరం గ్రామంలో భూభారతి సదస్సు

**( ప్రజాతీర్పు ప్రతినిధి కోహెడ జూన్ 10 )**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామంలో కోహెడ డిప్యూటీ తహసీల్దార్ దేవేంద్ర ఆధ్వర్యంలో మండల రెవెన్యూ అధికారులతో భూ భారతి రెవెన్యూ సదస్సు మంగళవారం జరిగింది. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ తో పాటు కాంగ్రెస్ పార్టి బిసి సెల్ రాష్ట్ర జాయింట్ కో ఆర్డినేటర్ బిసి సంక్షేమ సంఘ%శీ% రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు ఫారాలు కూడా ప్రభుత్వమే ఇచ్చి రెవెన్యూ అధికారులతోనే నింపించడం పట్ల ప్రజలు హార్షం వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. భూములకు సంబంధించి ఎటువంటి సమస్యలున్నా ఈ సదస్సులో దరఖాస్తులు సమర్పించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చెంది శ్రీనివాస్ మనోహర్ మంగలి సది రాము తదితరులు పాలుగోన్నారు.

## నేడు రోదసిలోకి శుభాన్షు శుక్లా

భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా సహా మరో ముగ్గురు వ్యోమగాముల రోదసి యాత్రకు సర్వం సిద్ధమైంది. వ్యోమగాముల్ని ఐఎస్ఎస్కు తీసుకెళు న్న ఫాల్కన్-9 రాకెట్ ప్రయోగాన్ని బుధవారం సాయంత్రం చేపడుతున్నారు. ఈ మిషన్ ద్వారా రాకేశ్ శర్మ (1984లో) తర్వాత అంతరిక్షంలోకి వెళ్తున్న రెండవ భారతీయుడిగా శుక్లా చరిత్ర సృష్టించబోతున్నారు. 41 ఏండ్ల తర్వాత రోదసిలో అడుగుపెడుతున్న భారతీయుడిగా ఆయన పేరు రికార్డులకు ఎక్కనున్నది. లక్నోకు చెందిన శుభాన్షు శుక్లా, 2006లో ఇండియన్ ఎయిర్ఫోర్స్లో చేరారు.

# పార్టీని నమ్ముకున్న అజాతశత్రువు.. అందుకే మంత్రి పదవి దక్కింది

- మంత్రి లక్ష్మణ్ తో ప్రణవ్ బాబు భేటీ
- పార్టీ కోసం పని చేస్తే పదవులు దక్కడానికి ఆస్కారం ఉంటుంది

**తిరు నగరి ఆంజనేయస్వామి ప్రజాతీర్పు ప్రతినిధి హుజూరాబాద్**



ఏ పార్టీలో ఉన్నప్పటికీ ఆ పార్టీ సిద్ధాంతాల కోసం అహర్నిశలు కృషి చేయడమే లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగాలని... ఎప్పటికి కూడా పదవులను ఆశించి పని చేయవద్దని... మన పనితీరును కొలమానంగా తీసుకొని పార్టీ పెద్దలు ఏదో ఒక రోజు సమున్నతమైన స్థానం కల్పిస్తారని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జీవితమే తాజా ఉదాహరణగా తీసుకోవాలని హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు అభిప్రాయపడ్డారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ లో భాగంగా తాజాగా ధర్మపురి శాసనసభ్యులైన లక్ష్మణ్ కుమార్ కు మంత్రివర్గంలో స్థానం లభించడంతో మర్యాదపూర్వకంగా ప్రణవ బాబు ఆయనను కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం పరంగా ఏ శాఖ లభించినప్పటికీ ఆ శాఖకు సంబంధించిన పనులను హుజూరాబాద్ నియోజకవర్గంలో అమలు చేయడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల తరఫున లక్ష్మణ్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. మొదటినుండి కాంగ్రెస్ పార్టీ అంటే ఆయనకు అమితమైన ప్రేమ ఉందని... పదవులను ఆశించకుండా పనిచేసుకుంటూ ముందుకు సాగిపోవడమే ఆయనలో ఉన్న గొప్పతనమని... నిన్నటి వరకు కూడా తనకు మంత్రి పదవి వస్తుందని లక్ష్మణ్ కుమార్ కలలో కూడా ఊహించలేదని ప్రణవ్ బాబు తెలిపారు. పదవులు వస్తూపోతూ ఉంటాయని... పార్టీని నమ్ముకుని పని చేయడం కోసం ప్రతి కార్యకర్త అహర్నిశలు కృషిచేయడమే పనిగా పెట్టుకోవాలని ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన లక్ష్మణ్ కుమార్ కు మంత్రి పదవి లభించిన కారణంగా ఈ ప్రాంతానికి అభివృద్ధి పరంగా న్యాయం జరిగే అవకాశం ఉంటుందని ప్రణవ్ అభిప్రాయపడ్డారు. యువకుడైన లక్ష్మణ్ కుమార్ మొదటి నుండి పార్టీలకు అతీతంగా అందరిని కలుపుకుపోతూ ప్రజలలో మంచి పట్టు సంపాదించాలని... ధర్మపురి నియోజకవర్గంలోనే కాకుండా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆయనకు మంచి పేరు ఉందని... పార్టీ కోసం ఆయన ఎనలేని సేవలు చేసిన కారణంగానే కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి కీలక సమయంలో ఆయనకు మంత్రి పదవి కట్టబెట్టడం పట్ల కాంగ్రెస్ శ్రేణులలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని ప్రణవ్ పేర్కొన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని జమ్మికుంట వీణవంక హుజురాబాద్ ఇల్లంతకుంట కమలాపూర్ బావిలాల చల్లూరు తదితర నియోజకవర్గాలకు చెందిన ప్రజలు.. అలాగే పార్టీ శ్రేణుల తరపున మంత్రి పదవి పొందిన లక్ష్మణ్ కుమార్ కు ఈ సందర్భంగా ప్రణవ్ బాబు కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలో ముఖ్యమైన సమస్యలు ఉన్నప్పుడు ప్రజల తరపున తాను అప్పుడప్పుడు కలుస్తూ ఉంటానని... వాటి పరిష్కారం కోసం సహకరించాలని ఈ సందర్భంగా మంత్రిని ఆయన కోరారు. కాగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రణవ్ బాబు గత అసెంబ్లీ ఎన్నికలలో శాసనసభ్యులుగా విజయం సాధిస్తారని ప్రతి ఒక్కరు ఆశించడం మాదిరిగానే తాను కూడా అలాగే భావించానని.. ఫస్ట్ టైం లక్ష్యాన్ని చేరుకోకపోయినప్పటికీ వచ్చే ఎన్నికలలో హుజురాబాద్ నియోజకవర్గం ప్రణవ్ ఎన్నిక కావడం లాల్చనమేనని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం పరిష్కరించే విషయంలో తాను ప్రత్యేక చొరవ చూపుతానని... నిరంతరం ఇది కోసం పనిచేస్తానని ఈ సందర్భంగా ప్రణవ్ మంత్రి హామీ ఇచ్చారు. ప్రణవ్ కుటుంబంతో తనకు మొదటి నుండి మంచి సంబంధాలు ఉన్నాయని... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను... భారతదేశ రాజకీయాలలో శాసించిన రాజకీయ ఉద్దండులైన సింగపురం రాజేశ్వర రావు... మాజీ పార్లమెంటు సభ్యులు... మాజీమంత్రి కెప్టెన్ లక్ష్మీకాంతరావు... హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులైన సతీష్ బాబు తదితరులతో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని... సింగపూర్ కుటుంబం ఆదర్శవంతమైన రాజకీయాలకు కేరాఫ్ చిరునామాగా చెప్పుకోవచ్చునని ఈ సందర్భంగా మంత్రి అభిప్రాయపడినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# ప్రతి మహిళ, ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**డాక్టర్ .వెంకటరమణ డి.ఎం.హెచ్.ఓ**

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జూన్ :10: మంగళవారం:**



జమ్మికుంట పట్టణంలోని సామాజిక ఆరోగ్యకేంద్రం(%జ.ఎ.జ%) లో మంగళవారం రోజు నుండి జరుగుతున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని, డి. ఎం. హెచ్. ఓ .డాక్టర్ వెంకటరమణ డిప్యూటీ డి. ఎం. హెచ్. వో. డాక్టర్ చందు, పి .ఓ ఎం. సి. హెచ్. డాక్టర్ సన జవేరియా తో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా డి .ఎం. హెచ్. ఓ. డాక్టర్ వెంకట రమణ ఆరోగ్య మహిళ శిబిరానికి వచ్చిన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రతి మంగళవారం, శుక్ర వారం రోజులలో, ఆరోగ్య మహిళా శిబిరం నిర్వహిస్తారని, వైద్యురాలు సూచన మేరకు వైద్య పరీక్షలు చేసుకోవాలని సుమారు( 56) రకాల వైద్య పరీక్షలు చేస్తారని ప్రతి మహిళ కనీసం మూడు నెలలకు, ఒకసారి వైద్య పరీక్షలు చేసుకోవాలని కుటుంబం గురించి ఆలోచించే మహిళలు ముందుగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఒకవేళ అనారోగ్యం బారిన పడితే ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి నష్టపోకుండా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలని సూచించారు అలాగే వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత, వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు ముఖ్యంగా డ్రై డే మీద అవగాహన కల్పించారు. ప్రతి మహిళ, ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని, సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**జమ్మికుంట ఆరోగ్య ఉపకేంద్రం(1 )ఆకస్మిక తనిఖీ...**

డి. ఎం. హెచ్. ఓ .డాక్టర్ వెంకటరమణ ఆరోగ్య ఉప కేంద్రం(1 )ను ఆకస్మిక తనిఖీ చేసి ఉపకేంద్రం కేంద్రం యొక్క హాజరు పట్టిక మరియు రికార్డులను తనిఖీ చేసి పేషెంట్లకు పంపిణీ చేస్తున్న మందులను పరిశీలించారు. అదే క్రమంలో ఎన్. సి. డి. క్లినిక్ లోని అధిక రక్తపోటు, డయాబెటిస్, రోగుల వివరాలను, వారికి ఇస్తున్న, మందుల వివరాల నమోదును పరిశీలించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ. డి ఎం .హెచ్. ఓ. డాక్టర్ చందు,సివిల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్, రెడ్డి,పి.ఓ.ఎం.సి.హెచ్. డాక్టర్ సనజవేరియా , జిమ్మికుంట ఆరోగ్య ఉప కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చందన, మోహన్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్, సూపర్వైజర్స్ రత్నకుమారి, అరుణ, తో పాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన జెఎస్ఆర్

**( ప్రజాతీర్పు ప్రతినిధి కోహెడ జూన్ 10 )**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం రామచంద్రాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ నోముల పద్మ కొండాల్ రెడ్డి కుటుంబ సభ్యులను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. మాజీ సర్పంచ్ పద్మ కొండాల్ రెడ్డి అత్తమ్మ నోముల కాంతవ్వ ఇటీవల మరణించి%శీ%ది. విషయం తెలిసిన జెఎస్ఆర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కాంతవ్వ చిత్ర పటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నోముల వికాస్ రెడ్డి మ్యాకల రజినీకాంత్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్ కక్కెర్ల దామోదర్ గౌడ్ ఉమ్మరవేణి రామస్వామి కొమెరే రాజు కొమిరె పవన్ గౌడ్ కొమిరె శ్రీశాంత్ ఎండి సోనూ జారిపోతుల లక్ష్మణ్ గూడ మహేష్ బోలుమల్ల హరీష్ సుంకరి ప్రవీణ్ సిద్దు తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి, ప్రజాతీర్పు:**

శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారానగర్ లో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, స్థానిక నాయకులతో కలిసి పర్యటించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, శేరిలింగంపల్లి డివిజన్ ను ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, కే రాంచందర్, పురం విష్ణువర్ధన్ రెడ్డి, నారాయణ, లక్ష్మణ్ గౌడ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, పవన్, వెంకటేష్, మల్లేష్, రాకేష్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.



## కొలన్ హన్మంతరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి భారీ చేరికలు

**కుత్బుల్లాపూర్,మే 10 (ప్రజాతీర్పు)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ తమిళ్ బస్తీ కు చెందిన కాశీ మని, రాజేందర్, కృష్ణ, శాంతి, సెల్వి, సుగుణ, నాగేంద్ర, రోజా, మేరీ, గోవిందస్వామి, రవి, నాగలక్ష్మి, నాగమణి, మూర్తి, మౌనిక, శ్రీను, మనీ, శాంతమ్మ, బాలు చారి, ఎమ్ శివకుమార్, ఇంద్రమ్మ, సజ్జమ్మ, కాలప్ప , శివకుమార్, శ్రీను, సురేష్, విజయ మరియు 100 మంది వివిధ పార్టీల నాయకులు డి. శ్యామ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పర్వతారోహకుడిని అభినందించిన కలెక్టర్ పమేలా సత్పతి

**(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 10)**



తెలంగాణకు చెందిన యువ పర్వతారోహకుడు భూక్య యశ్వంత్ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం యశ్వంత్ జిల్లా కలెక్టర్ ను కలిసి తాను అధిరోహించిన మిజోరం, మణిపూర్, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లోని ఎత్తైన శిఖరాల ఫోటోలను కలెక్టర్ కు అందించారు. ఈ సందర్భంగా యశ్వంత్ ను కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తులో మరింత ఎత్తైన శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు

## జగదీశ్వర్ గౌడ్ కి అభినందనల వెల్లువ..



**శేరిలింగంపల్లి, ప్రజాతీర్పు**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ గా నియమితులైన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి. జగదీశ్వర్ గౌడ్ కి శాలువా తో సత్కరించి ఫ్రై ఫ్రూట్ బాక్స్ బహుమతి ఇచ్చి అభినందనలు తెలిపిన మియాపూర్ గ్రామ వాస్తవ్యులు రాచమల్ల కృష్ణ గౌడ్.ఈ కార్యక్రమంలో మియాపూర్ 108 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తాండ్ర రాంచందర్ గౌడ్,మానేపల్లి సాంబశివరావు, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ.



(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 10)

మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ సన జవేరియా తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. హాజరు పట్టికను ఒక్కొక్కరిగా సిబ్బందిని పిలుస్తూ పరిశీలించారు. అవుట్ పేషెంట్ రిజిస్టరు లను ఇతర రికార్డులను వెరిఫై చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిశుభ్రతను పరిశీలించి అన్ని వేళల క్లీన్ గా ఉంచుకోవాలన్నారు. ఎన్ సి డి క్లినిక్ లో అసంక్రమిత వ్యాధుల రికార్డులను పరిశీలించి అందులో అధిక రక్తపోటు, షుగర్ వ్యాధిగ్రస్తుల వివరాల నమోదును పరిశీలించి వారికి మందులు ఇస్తున్న తీరును గమనించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గోడపై ప్రదర్శించిన చార్ట్ లో అధిక రక్తపోటు మరియు షుగర్ వ్యాధి మందుల స్ట్రిప్ ల వివరాలను పరిశీలించి వీటిని అందరూ సంబంధిత వ్యాధిగ్రస్తులు ఉచితంగా అన్ని ప్రభుత్వ హాస్పిటల్ లలో తీసుకొని వాడుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఫార్మసీ స్టోర్స్ లో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందుల నిల్వలను పరిశీలించారు. ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులకు మహిళలను ప్రోత్సహించి 100% స్క్రీనింగ్ పూర్తి చేస్తూ రీస్క్రీనింగ్ చేయాలన్నారు. ఆపరేషన్ థియేటర్ ను మరియు ప్రసూతి గది పరిశుభ్రతలను పరిశీలించి అందులో ఉండాల్సిన అత్యవసర మందుల పరిశీలించారు. ఇన్ వార్డ్ లో చికిత్స పొందుతున్న మహిళను పలకరించి అందుతున్న వైద్య సేవలు గురించి తెలుసుకున్నారు. మొదటి కాన్పులను సిజేరియన్ చేయించుకోవడం వల్ల కలిగే సమస్యలను వివరించి సాధారణ డెలివరీల కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరిగేటట్లుగా గర్భవతులను మరియు వారి కుటుంబ సభ్యులను ప్రోత్సహించాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలు నిల్వచేయు ఐ ఎల్ ఆర్ ను వాటి ఉష్ణోగ్రతల మెయింటెనెన్స్ రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని టీవీ ఆరోగ్య కేంద్రాల పనివేళలలో ఎప్పుడు ఆన్ లో ఉండాలని చెప్తూ ఆరోగ్య అవగాహనకు సంబంధించిన వివరాలను ప్రసారం చేస్తూ ఉండడాన్ని గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఓఎంహెచ్ఎన్ డాక్టర్ సన జవేరియా, మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సల్మాన్, కమ్యూనిటీ హెల్త్ అధికారి రాజు నాయక్, సంబంధిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు- అన్నదాతల అవగాహన

సుల్తానాబాద్, ప్రజాతీర్పు రిపోర్టర్

జిల్లాలోని పెద్దపల్లి రాంపల్లి రైతు వేదికలు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు- అన్నదాతల అవగాహన మరియు వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం కూనారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ సిద్ది ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఇందులో భాగంగా సమతుల్య ఎరువులు పురుగుమందుల వాడకంపై అవగాహన కల్పిస్తూ ముఖ్యంగా యూరియా వాడకం తగ్గించాలని తెల్పనైనది అవసరం మేరకే పురుగుమందులు వాడాలని తెలిపారు. తప్పకుండా విత్తనాలు ఎరువులు పురుగుమందులు కొనేటప్పుడు రసీదులు తీసుకోవాలని రైతులకు తెలియజేసారు. సాగునీటిని కూడా తక్కువగా వాడాలని, పంట మార్పిడి పద్ధతుల వల్ల ఎక్కువ లాభాలు ఉంటాయని సుస్థిరాదాయాన్ని పొందవచ్చునని శాస్త్రవేత్త లు తెలిపారు. ఉద్యానవనాధికారి మహేష్ మాట్లాడుతూ పామాయిల్ పంటపై రైతులందరూ దృష్టి సారించాలని తెలిపారు. ఉద్యానవన సాగుకు అవసరమైన పరికరాలు బిందు సేద్యం సబ్సిడీలు ఉన్నాయని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ తప్పకుండా రైతులు పంట నమోదు కార్యక్రమాలు మరియు రైతు గుర్తింపు కార్డు రిజిస్ట్రీ చేయించుకోగలరని తెలిపారు. మంచి విత్తనాల ఎంపిక విత్తన శుద్ధి మరియు రసాయనిక ఎరువుల, పురుగు మందులు వాడకం పై విపులంగా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ విస్తీర్ణాధికారి ప్రశాంత్ పాల్గొన్నారు.



## సమస్యలతో కిచ్చెన్నను చుట్టు ముట్టిన జనం

(మహేశ్వరం నియోజకవర్గం ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)

రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు తీసుకున్న ఏనుగు జంగారెడ్డిని అభినందించిన మహేశ్వరం నియోజకవర్గం నేతలు రేపు జరిగే మహేశ్వరం నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ -1, 2 మీటింగ్స్ లో పార్టీ అధ్యక్షులు, కార్యవర్గం ఎంపికపై చర్చిస్తామని కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి చెప్పారు. ఇవాళ తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో భూ సహా ఇతర సమస్యలపై అనేక మంది కేఎల్ఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుతం గ్రామాల్లో జరుగుతున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలకు చెక్ పెట్టనున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ఇందిరమ్మ కమిటీలదే ఫైనల్ అని మరోసారి స్పష్టం చేశారు. మధ్యలో ఆగిన ఇళ్లు, 50 - 100 గజాల్లో కట్టే ఇళ్లకు ప్రస్తుతం ఉన్న ఇబ్బందులను హౌసింగ్ డిపార్ట్ మెంట్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కిచ్చెన్న చెప్పారు. ఫింగర్ ప్రింట్- తూకం మిషన్ కు మధ్య బ్లూటూత్ స్పీడ్ పెరిగిందని రేషన్ డీలర్లు కేఎల్ఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఫింగర్ ప్రింట్ ఇబ్బందులను పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను లక్ష్మారెడ్డి పరిష్కరించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అనేక సమస్యలతో తుక్కుగూడ కార్యాలయం కిక్కిరిసింది. ఓపికగా దరఖాస్తులు తీసు కుంటూ అధికారులు, నేతలతో మాట్లాడి సిబ్బందికి పలు సూచనలు చేశారు కేఎల్ఆర్.



## ఏరియా హాస్పిటల్ శానిటేషన్ కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి: సిఐటియు డిమాండ్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్ జూన్ 10

భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ శానిటేషన్ వర్కర్స్ పెండి %శీ%గ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో హాస్పిటల్స్ సూపర్ నెంట్ ముదిగొండ రామకృష్ణ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డిలు మాట్లాడుతూ గత మూడు నెలలుగా కార్మికులకు వేతనాలు లేక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని కావున వారి వేతనాలను వెంటనే విడుదల చేయాలని లేనియెడల భవిష్యత్తులో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేసారు. కావున తక్షణమే పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య, మరియుకాంట్రాక్ట్ కార్మికుల సంఘం నాయకులు ఉబ్బా రమా, ప్రమీల, రమణ, రమేష్, వరలక్ష్మి, పాల్గొన్నారు.



## అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి,సందీప్ జూన్ 10

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ముదిరాజ్ నగర్ అంగనవాడి కేంద్రంలో అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. అమ్మ మాట- అంగన్వాడీ బాట కార్యక్రమలో భాగంగా భద్రాచలం సెక్టార్ మరియు ఏ ఎస్సార్ సెక్టార్ సూపర్వైసోర్స్ చంద్రకళ, అనసూయ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయలు కలిసి ముదిరాజ్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దుమ్ముగూడెం సెక్టార్ సీడీపీఓ జ్యోతి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీడీపీఓ జ్యోతి మాట్లాడుతూ అంగనవాడి కేంద్రాలలో బోధిస్తున్న పూర్వ ప్రాథమిక విద్యపై తల్లితండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయలు పాల్గొన్నారు.

## పాకాల ఎకో టూరిజం గా అభివృద్ధి చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



డీఎఫ్ఓ అనుజ్ అగర్వాల్ తో కలిసి పాకాల సరస్సు, పరిసర ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్

నర్సంపేట: జూన్ 10 (ప్రజా తీర్పు

పాకాలను ఎకో టూరిజం గా మరింత అభివృద్ధి చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా అటవీ శాఖ అనూజ్ అగర్వాల్ తో కలిసి క్షేత్రస్థాయిలో నర్సంపేట రేంజ్ లోని పాఖాలలో గ్రీన్ హెరిటేజ్ క్రింద అభివృద్ధి చేసిన బయోడైవర్సిటీ పార్కును, బట్టర్, ట్రెక్కింగ్, సైక్లింగ్,పగోడాలను పరిశీలించిన అనంతరం కలెక్టర్ పాకాల సరస్సులో బోటింగ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటకులకు ఆకర్షించే విధంగా పాకాల సరస్సు పరిసర ప్రాంతాలను మరింత అభివృద్ధి చేయుటకు పటిష్టమైన ప్రణాళికలు రచించాలని డీఎఫ్ఓకు సూచించారు.అందులో భాగంగా బయోడైవర్సిటీ పార్క్ ను మరింత అభివృద్ధి పరచడం, పర్యావరణ పర్యాటక అభివృద్ధి చేయాలని, సఫారీ ట్రాక్ ఏర్పాటు,మూలికల తోట పునరుద్ధరణ,సందర్శకులకు రాత్రి బస సౌకర్యాల అభివృద్ధి, చెరకు ప్యాచ్ అభివృద్ధి, పర్యావరణ పర్యాటక సంబంధిత కార్యకలాపాలకు సంబంధించిన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ రవి కిరణ్, డిప్యూటీ ఎఫ్ఆర్ఓ,అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

## ఆశ నోడల్ పర్సన్స్ లకు డి ఎం హెచ్ ఓ సమీక్షా



సుల్తానాబాద్, ప్రజాతీర్పు రిపోర్టర్

సమగ్ర జిల్లా అధికారుల కార్యాలయ సముదాయములోని మినీ సమావేశ మందిరము నందు ఆశ నోడల్ పర్సన్స్ లకు సమీక్షా సమావేశమును జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి పెద్దపల్లి డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ నోడల్ పర్సన్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీని ట్రాక్ చేయాలని, ఎర్లీ రిజిస్ట్రేషన్ అనగా 12 వారాల లోపే నమోదు చేయాలని అన్నారు. తద్వారా గర్భిణీలకు సరియైన వైద్య పరీక్షలు అందించవచ్చు అని అన్నారు. అలాగే హై రిస్కు గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి తగిన చికిత్సలు అందేలా చూడాలి అని అన్నారు. వద్దుఅనుకున్న గర్భధారణ అయినచో లేదా గర్భ నిరోధక సాధనములు విఫలం అయి గర్భాధారణ అయిన వారు 12 వారాల లోపు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితముగా ఎం.టి.పీ. అంటే గర్భస్రావం చేయించుకోవచ్చు అని అన్నారు. పిల్లలకు ఆరు నెలల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి అని అన్నారు. గర్భిణీ స్త్రీలకు ఒకటి మరియు రెండవ చెకప్ స్థానిక ఆరోగ్య కేంద్రంలో మూడవ, నాలుగవ చెకప్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండం , ప్రధాన ఆసుపత్రి, పెద్దపల్లి, సామాజిక ఆరోగ్య కేంద్రాలు సుల్తానాబాద్ మరియు మంథని యందు జరిగేలా చేయాలని ఆదేశించారు. తద్వారా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలను పెంచాలని అన్నారు. కొందరు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు పొందుటకు అయిష్టతకు కారణాలు తెలుసుకోవాలి అని అన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లల కోసం ఓ.ఆర్.యస్., జింక్ కార్నర్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విలేజ్ హెల్త్ శానిటేషన్ న్యూట్రిషన్ కమిటి ప్రతి నెల మొదటి వారంలో అన్ని గ్రామ పంచాయితీలలో జరుపాలని అన్నారు. ఈ కమిటిలో చైర్మన్ గా సర్పంచ్, సభ్యులుగా %-% మహిళ వార్డు మెంబర్ లు, ఇద్దరు గర్భిణి స్త్రీలు, ఇద్దరు బాలింతలు, 5 సంవత్సరంలోపు పిల్లలు కలిగిన తల్లులు, టి.బి. కేసులు, లెప్రసి కేసులు, దివ్యాంగులు, యూత్, అంగన్ వాడీ టీచర్, స్థానిక పాఠశాల ఉపాధ్యాయుడు, ఆరోగ్య మహిళ కార్యకర్త మరియు ఆశ లు ఉంటారు. ఈ సమావేశంలో 7వ నెల నిండిన గర్భిణి స్త్రీలకు బర్త్ ప్లానింగ్ జరపించాలి. అనగా ప్రసవానికి ఎప్పడు, ఎక్కడికి వెళ్ళాలి, ఎవరిని తోడు తీసుకెళ్ళాలి. ఏయే వస్తువులు తీసుకెళ్ళాలి. ఆ సమయమునకు ఏ వాహనమును ప్రయాణానికి ఎర్పాటు చేసుకోవాలి. అనేది నిర్ణయించాలి అని అన్నారు. ఈ సమావేశంలో కుటుంబ నియంత్రణకు, వ్యాధి నిరోధక టీకాలు తీసుకొనుటకు మరియు ఇతర ఆరోగ్య సేవలు పొందుటకు నిరాకరించిన వ్యక్తులను కమిటి సభ్యులు ఆయా సేవలు తీసుకొనుటకు ప్రోత్సహించాలని అన్నారు. ఇట్టి వివరాలతో ఆశ నోడల్ సూపర్ వైజర్స్ సమీక్ష సమావేశమునకు 2 వ మంగళ వారం నాడు రావాలని ఆదేశించారు.

## అమ్మ మాట- అంగన్వాడి బాటను విజయవంతం చేయాలి

(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 10)

ఈ నెల 17 వరకు నిర్వహించనున్న అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా సంక్షేమ అధికారి ఎం. సరస్వతి కోరారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీల్లో చేర్చే విధంగా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని ఐసిడిఎస్, స్వయం సహాయక సంఘాల సభ్యులను కోరారు. ఈనెల 17 వరకు జిల్లాలోని అన్ని ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో గల అంగన్వాడీ కేంద్రాలలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు ప్రతి ఇంటిని సందర్శించి పిల్లలను అంగన్వాడీలో చేర్చే విధంగా తల్లిదండ్రులతో మాట్లాడాలని అన్నారు. అంగన్వాడీ సేవలను వివరించాలని, పూర్వ ప్రాథమిక విద్యతో పాటు పోషకాహారం అందిస్తున్న విషయాన్ని తెలియజేయాలని అన్నారు. అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు అన్ని అంగన్వాడీ సెంటర్లను పరిశు భ్రంగా ఉంచాలని, అవసరం లేని వస్తువులను సెంటర్ నుండి తొలగించాలని తెలిపారు. పండగ వాతావరణంలో అంగన్వాడీ కేంద్రాలను సిద్ధం చేసి పిల్లలను చేర్పించేందుకు తల్లిదండ్రులను సెంటర్ కు ఆహ్వానించాలని సూచించారు. గ్రామస్థాయిలో తల్లిదండ్రులు, స్వయం సహాయక సంఘాల సభ్యులతో ర్యాలీలు నిర్వహిస్తూ అంగన్వాడి ఆవశ్యకతను తెలియజేయాలన్నారు. అంగన్వాడీలో అందజేస్తున్న ఆహారం, పిల్లలకు ఇస్తున్న స్టడీ మెటీరియల్, బోధన పద్ధతులు, సిలబస్ విధానం వంటివి వారికి వివరించాలని తెలిపారు. అలాగే సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.

## జాతీయ భద్రతా సలహా బోర్డు సభ్యుడిగా సతీశ్ రెడ్డి

జాతీయ భద్రతా సలహా బోర్డు (ఎన్ఎస్ఏబీ) సభ్యుడిగా డీఆర్డీవో మాజీ ఛైర్మన్ సతీశ్ రెడ్డి నియమితులయ్యారు. ఈ నియామకం మంగళవారం నుంచి రెండేండ్లు పాటు కొనసాగనుంది. 'రా' మాజీ చీఫ్ అలోక్ జోషి నేతృత్వంలో జాతీయ భద్రతా సలహా బోర్డును కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రధాని నేతృత్వంలో ఉన్న జాతీయ భద్రతా కౌన్సిల్‌కి ఈ బోర్డు సూచనలు చేస్తుంది. తాజాగా రక్షణ రంగ నిపుణుడు, డీఆర్డీవో మాజీ చైర్మన్ సతీశ్ రెడ్డికి కేంద్రం చోటు కల్పించింది.

## సైదాపూర్ ఎస్సై భార్గవ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు

- ఇది దళిత జాతుల విజయం
- చట్టం అందరికి సమానమే అని నిరూపించబడింది
- మహేందర్ కుటుంబానికి ఏమైనా జరిగితే ఎస్సై భార్గవ్ దే బాధ్యత
- దళిత నేత తిప్పారపు సంపత్ హెచ్చరిక
- తిరునగిరి ఆంజనేయ స్వామి




ప్రజాతీర్పు ప్రతినిధి హుజూరాబాద్

హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ మాట్లాడుతూ గత నెల రోజుల కిందట దళితుడైన బత్తుల మహేందర్ ను ట్రైనింగ్ ఎస్సై భార్గవ్, ఇద్దరు కానిస్టేబుల్స్ ఆకాష్ రెడ్డి, అజయ్ ల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడంలో దళిత సమాజం విజయంగా భవిస్తున్నాము అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై చట్టం పై గౌరవంతో పోరాడాము ఆ పోరాట ఫలితమే ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ కానిస్టేబుల్స్ పై కేసు నమోదు చేయడం జరిగింది పోలీసులపై ప్రజలకు నమ్మకం ఉండాలంటే పోలీస్ అధికారులు తప్పులు చేస్తే చూస్తూ ఊరుకోవద్దని తప్పకుండా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అలాంటప్పుడే పోలీసులపై గౌరవం ఉంటుందని లేకుంటే పోలీస్ వ్యవస్థ పైనే నమ్మకం పోతుందని ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నాము పోలీసు అధికారులు ఇప్పటికైనా అన్యాయాన్ని గుర్తించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినందుకు వారికి ప్రజల్లో గౌరవం పెరిగిందని తెలియజేస్తున్నాం మా బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఎక్కడ అన్యాయం జరిగిన తప్పకుండా వారి పక్షాన పోరాడుతామని మా జాతులకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోమని తప్పకుండా రాజ్యాంగం పరిధిలో పోరాటాలు కొనసాగిస్తామని తెలియజేస్తున్నాం ఎస్సై భార్గవ్ ను కానిస్టేబుల్స్ ను వెంటనే సస్పెండ్ చేస్తూ అరెస్టు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం ఈ విలేకరుల సమావేశంలో బాధితుడు బత్తుల మహేందర్, బాధితుడి తల్లి బత్తుల శంకరమ్మ, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం మాదిగ, టిపిసిసి లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ న్యాయవాది జీడి రవితేజ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు తునికి వసంత్ మాదిగ, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు చల్లూరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## హత్య చేసిన నిందితుడు అరెస్ట్...!

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజాతీర్పు ప్రతినిధి, సందీప్ జూన్ 10**

తేది 07.06.2025 భద్రాచలం లో జరిగిన కణితి సతీష్ హత్య కేసు ను విక్రాంత్ కుమార్ సింగ్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, భద్రాచలం విచారణ చేపట్టి నేరస్తుల కోసం మూడు బృందాలను ఏర్పాటు చేసి నేరస్తుల కోసం వెతుకుతూ ఉండగా ప్రధాన నిందుతుడు అయిన గుంజా సాయి రామ్ అను అతని నిన్నటి రోజున, అనగా 09.06.2025 న భద్రాచలం పోలీస్ సిబ్బంది పట్టుకోవడం జరిగింది. పట్టుబడిన వ్యక్తిని అరెస్ట్ చేసి భద్రాచలం ప్రధమ శ్రేణి మేజిస్ట్రేట్, భద్రాచలం ముందు హాజరు పరుస్తున్నాము. మిగిలిన వారి ఆచూకి కొరకు గాలింపు చర్యలు కొనసాగుతున్నవి. ఈ సందర్భం గా ప్రధాన నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన టౌన్ ఇన్స్పెక్టర్ ఎం .నాగరాజు, ఎస్సై లు స్వప్న, సతీష్, రామకృష్ణ లు మరియు వారి సిబ్బందిని అభినందించారు. మిగిలిన ముద్దాయిల కోసం గాలింపు చర్యలు కొనసాగుచున్నాయి. పట్టుబడినవారి వివరములు 1. గుంజ సాయిరాం %వా/శీ% ఏడుకొండలు, వయస్సు: 32 సం, కులం: వడ్డెర, వృత్తి: కులీ, %=/శీ% జగదీష్ కాలనీ భద్రాచలం.



## హర్ ఘర్ జెల్ జిల్లాలో తాగునీటి సరఫరా అంశాలపైవీడియో కాన్ఫరెన్స్

**సిద్దిపేట జిల్లా,( జూన్)ప్రజా తీర్పు ప్రతినిధి,,,**

మంగళవారం జల్ జీవన్ మిషన్ న్యూఢిల్లీ అడిషనల్ సెక్రెటరీ మరియు మిషన్ డైరెక్టర్ జిల్లా కలెక్టర్ తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి హర్ ఘర్ జెల్ జిల్లాలో తాగునీటి సరఫరా అంశాలపై చర్చించారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు మరియు ఇంటింటికి త్రాగునీట నీటి సరఫరా ఎలా జరుగుతుంది, నీటి నాణ్యతల ఎలా ఉంది ఎలా మానిటర్ చేస్తున్నారు. అనే అంశంపై చర్చించారు. జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి మాట్లాడుతూ జల్జీవన్ మిషన్ వెబ్ సైట్ లో ఉన్న జిల్లాలోని 880 ప్రభుత్వ పాఠశాలలతో పాటు జిల్లాలో గల 1180 అంగన్వాడి కేంద్రాలు, జిల్లాలోని అన్ని గ్రామాలలో శుద్ధ త్రాగునీటిని సరఫరా చేస్తూ వివరాలను జల్జీవన్ మిషన్ వెబ్సైట్లో ఉన్న పొందుపరచడం జరిగిందని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదన కలెక్టర్ లోకల్ బాడీస్ గారిమా అగ్రవాల్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, జెడ్పి సీఈఓ రమేష్, డీపీఓ దేవకీదేవి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ పుట్టా వెంకట్ రెడ్డి, ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడం ద్వారా జీవితాలను సార్థకం చేసుకోండి

- “జ్యోతిరాణిని”హుజురాబాద్ ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలి
- సమాజసేవకు మించిన తృప్తి మరొకటి ఉండదు
- కమిషనర్ సమ్మయ్య వెల్లడి



**తిరునగిరి ఆంజనేయ స్వామి, ప్రజాతీర్పు ప్రతినిధి హుజూరాబాద్**

జీవితంలో ఆస్తులు... అంతస్తులు ముఖ్యం కావని... తరతరాలకు సరిపోయేంతగా డబ్బు సంపాదించినప్పటికీ... జీవిత చరమాంకంలో ఆ డబ్బు మన వెంట రాదని... ఈ నగ్న సత్యాన్ని లోతుగా ఆలోచించి తమ తమ జీవితాలను సమాజ సేవకు అంకితం చేసుకోవాలని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్... డైనమిక్ ఆఫీసర్ గా అనతి కాలంలోనే గుర్తింపు పొందిన సమ్మయ్య పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరి జీవితంలో మరిచిపోలేనటువంటి కొన్ని తీపి గుర్తులను శాశ్వతంగా మనసులో భద్రపరచుకోవాలని... అలాంటి అనుభూతులను తమ పిల్లలకు... తమ కుటుంబాలకు తెలియజేస్తూ వారిని ఆ బాటలో పయనించే ప్రయత్నం చేసినట్లయితే ఈ సమాజం ఆహ్లాదకరంగా తయారు కావడానికి ఆస్కారం ఉంటుందని కమిషనర్ అభిప్రాయపడ్డారు. పుట్టినరోజు వేడుకల సందర్భంగా... వివాహాలు జరిగిన సందర్భాలలో... మ్యారేజ్ డేలు అట్టహాసంగా జరుపుకున్న వేళ్ళ... ఇలా ప్రతి సందర్భంలో గుర్తుండిపోయే శాశ్వతమైన పనులకు శ్రీకారం చుట్టడం ద్వారా తమ జీవితాలను సార్థకం చేసుకోవాలని సమయ కోరారు. పదిమందికి సహాయం చేయడం... వేలాదిమంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపయోగపడే పుస్తకాలను గ్రంథాలయాలకు ఉచితంగా అందజేయడం... మొక్కలను విరివిగా తాము నాటడమే కాకుండా పది మంది చేత నాటించడం లాంటి కార్యక్రమాలను దినచర్యగా పెట్టుకోవాలని... ముఖ్యంగా మొక్కలు నాటినట్లయితే అనతికారంలోనే అవి వటవృక్షంగా తయారై ఎంతోమందికి ఆహ్లాదాన్ని పంచుతాయని... మనం నాటిన మొక్క మన కళ్ళే ముందే ఆకాశమంత ఎత్తుకు ఎదిగిన వైనాన్ని చూసినప్పుడు మనసు ఉప్పొంగి పోతుందని... ఇలాంటి తృప్తిని పొందడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. హుజురాబాద్ పట్టణ ప్రజలు కానీ... ఇక్కడి యువతీ యువకులుగాని... క్రీడాకారులు గాని... అన్ని కేటగిరీలకు చెందిన ప్రజాప్రతినిధులుగాని.. చైతన్యవంతమైన కార్యక్రమాలలో మనస్ఫూర్తిగా పాల్గొంటారని... ఇది నన్ను ఎంతగానో ఆకట్టుకుంటున్నదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే స్ఫూర్తిని హుజురాబాద్ అభివృద్ధి కోసం కొనసాగించాలని కమిషనర్ పిలుపునిచ్చారు. మనమందరం చేయి చేయి కలిపి నడుం బిగించినట్లయితే... ప్రతి పౌరుడు మొక్కలు నాటడానికి తమకు తాముగా ముందుకు వచ్చినట్లయితే అనతి కాలంలోనే హుజురాబాద్ పట్టణం ఒక వనం మాదిరిగా... ఒక చిన్నపాటి అడవి మాదిరిగా తయారు కావడానికి ఎంతో కాలం పట్టదని కమిషనర్ పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రస్తావించవలసిన విషయం ఏమిటంటే హుజురాబాద్ పట్టణంలోని బుడగ జంగాల కాలనీలో అంగన్వాడి టీచర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న సామాజిక కార్యకర్త కోటోజు జ్యోతి రాణి నేడు ఎంతోమందికి ఆదర్శ మహిళగా నిలుస్తున్నదని కొనియాడారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గానికి చెందినప్పటికీ అదేమీ పట్టించుకోకుండా సమాజానికి తమ వంతుగా ఏదో ఒక సహాయం ఉడత భక్తిగా చేయాలని సంకల్పంతో జ్యోతి రాణి తన కుమారుడు “సాయి కిరీటి”జన్మదినం సందర్భంగా హుజురాబాద్ పట్టణ విద్యార్థిని విద్యార్థుల సౌకర్యార్థం సుమారు పదివేల రూపాయల విలువ చేస్తే విలువైన... విజ్ఞానాన్ని అందించే పుస్తకాలను ఈరోజు స్థానిక గ్రంథాలయానికి తన కుమారుడితో కలిసి వచ్చి జ్యోతిరాణి అందజేయడం నిజంగా గర్వించదగిన క్షణాలని కమిషనర్ కొనియాడారు. ఇలాంటి అరుదైన కార్యక్రమాలకు కొంతమంది అయినా ముందుకు వస్తే సమాజానికి మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా గత రెండు దశాబ్దాలుగా తన పిల్లల జన్మదిన వేడుకల సందర్భంగా జ్యోతి రాణి మొక్కలు నాటడాన్ని హ్యాపీగా... తన బాధ్యతగా తీసుకొని వాటిని నాటడమే కాకుండా పెంచే బాధ్యతను కూడా స్వీకరిస్తుండడం అభినందనీయమని ఆమెకు కితాబిచ్చారు. జ్యోతి రాణి ఈరోజు గ్రంథాలయానికి అందజేసిన విలువైన పుస్తకాలను నిరుద్యోగ యువతీ యువకులు పోటీ పరీక్షల కోసం సద్వినియోగం చేసుకోవడం ద్వారా జీవితంలో రాణించడానికి కృషి చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మండల యాదగిరి... పరంకుశం కిరణ్ కుమార్... గడ్డం హర్షవర్ధన్... చిలుక మారి సత్యరాజ్... శ్రీధర్... సబ్బని వెంకట్... భాష బోయిన రాజు... ఆయుర్వేద వైద్యులు సుధాకర్... అంగన్వాడి టీచర్లు సుకన్య... సబిత.. ఫాతిమా.. హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయ మేనేజర్ భూపాల్ రెడ్డి... వార్డు అధికారులు నూనె రమేష్... రోడ్డ సురేష్... అంది రవీందర్... వెంకటరమణ... రజిత... నాగమణి... అనుష తదితరుల సమక్షంలో జ్యోతి రాణి హుజురాబాద్ మునిసిపల్ కార్యాలయ ప్రాంగణంలో వివిధ రకాలైన ఔషధ మొక్కలను తన కుమారుడి జన్మదిన వేడుకలు సందర్భంగా నాటడం జరిగింది. ఈ సందర్భంగా అనేకమందిని ఆమెను అభినందించారు.

## జూన్ 12 న యాదవ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

- అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరి,

**సిద్దిపేట జిల్లా, (జూన్)11ప్రజా తీర్పు ప్రతినిధి,,,**

ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలతో పాటు వారి తల్లితండ్రులను సన్మానించే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన సిద్దిపేట జిల్లా యాదవులు .ఈనెల 12 గురువారం రోజున మధ్యాహ్నం రెండు గంటలకు పదవ తరగతి, ఇంటర్మీడియట్ లలో ఉత్తమ ప్రతిభ పురస్కారాలు అందజేస్తున్నట్లు అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మామిండ్ల ఐలయ్య యాదవ్ యాదవ విద్యావంతుల వేదిక సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గొర్రె మల్లికార్జున్ యాదవ్ శ్రీకృష్ణ యాదవ ఫంక్షన్ హాల్ అధ్యక్షులు బైరి రాములు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి వర్యులు స్థానిక ఎం ఎల్ ఏ శ్రీ తన్నీరు హరీష్ రావు అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవీంద్ర నాథ్ యాదవ్ యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ తదితర ముఖ్య నాయకులు హాజరు కానున్నారు.అఖిల భారత యాదవ మహాసభ, శ్రీకృష్ణ యాదవ ఫంక్షన్ హాల్, యాదవ విద్యావంతుల వేదిక, యాదవ ఎంప్లాయిస్ సొసైటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇట్టి కార్యక్రమానికి పదవ తరగతిలో 540పైగా, ఇంటర్మీడియట్ లో 940 పైగా మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన యాదవ విద్యార్థులతో పాటుగా, తల్లిదండ్రులు మరియు



యాదవ ప్రజాప్రతినిధులు, యాదవ సంఘాల అధ్యక్షులు, ఫంక్షన్ హాల్ సభ్యులు అందరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పయ్యావుల ఎల్లం యాదవ్ బాగు యాదగిరి యాదవ్, బాల్ నర్సయ్య యాదవ్, అనీల్ కుమార్ యాదవ్,ఉండ్రాళ్ళ రాజేశం యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, రాజు యాదవ్, మధు యాదవ్, కుక్కల తిరుపతి యాదవ్, కుంచం శ్రీనివాస్ యాదవ్, బైరి కొమురయ్య యాదవ్, నల్ల వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## హారర్ థ్రిల్లర్ నిశ్శబ్ద

మనోజ్‌కుమార్, ఆశిత రెడ్డి జంటగా నటిస్తున్న హారర్ థ్రిల్లర్ ‘నిశ్శబ్ద’. రమణమూర్తి తంగెళ్లపల్లి దర్శకుడు. శ్రీనివాస్, ఎం.సంధ్యారాణి నిర్మాతలు. చిత్రీకరణ పూర్తయింది. మంగళవారం టీజర్‌ను విడుదల చేశారు. కథానుగుణంగా రాత్రి వేళల్లో ఎక్కువ భాగం షూటింగ్ చేశామని, డిఫరెంట్ హారర్ థ్రిల్లర్‌గా మెప్పిస్తుందని, కథలోని మలుపులు ఉత్కంఠకు గురిచేస్తాయని దర్శకుడు తెలిపారు. తన పుట్టినరోజు సందర్భంగా టీజర్ రిలీజ్ కావడం ఆనందంగా ఉందని, విభిన్న కాన్సెప్ట్‌తో ఈ సినిమా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుందని నిర్మాత శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సినిమా ద్వారా కథానాయికగా పరిచయమవుతున్నానని, అభినయ ప్రధానమైన పాత్రలో నటించానని ఆశిత రెడ్డి చెప్పింది. స్ట్రాంగ్ కంటెంట్ ఉన్న చిత్రమిదని హీరో మనోజ్‌కుమార్ తెలిపారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: రమణమూర్తి తంగెళ్లపల్లి.

# ఉన్నట్టుండి జోరు పెంచిన నిత్యామీనన్.. నెట్టింట ట్రెండ్ అవుతున్న ముద్దుగుమ్మ





ఇప్పుడున్న నయా ట్రెండ్‌లో నయనతారని లేడీ సూపర్‌స్టార్ అన్నట్టు.. సహజనటి ట్యాగ్ నిత్యామేనన్‌కి ఇచ్చేయాల్సిందేనని అంటున్నారు ఫ్యాన్స్. కేరక్టర్ ఎలాంటిదైనా దాని అంతు చూసేదాకా వదలరు. మన పక్కింట్లోనో, ఎదురింట్లోనో ఇలాంటి కేరక్టర్ ఉండే ఉంటుందనే ఫీల్ తెప్పించేస్తారని పొడుగుతున్నారు. ఇంత సడన్‌గా నిత్య గురించి టాపిక్ ఏంటి? అంటారా? మా మేడమ్ మళ్లీ స్పీడ్ పెంచారంటూ ఖుషీగా హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ చేసుకుంటున్నారు ఫ్యాన్స్. 2022 వైబ్‌ని ఈ ఏడాది రీక్రియేట్ చేయాలని ఫిక్సయిపోయారు నిత్యామేనన్. 2023, 2024లో మిస్ అయిన అన్నీ ఛాన్సులను ఈ ఏడాది ఎలాగైనా అందిపుచ్చుకోవాలని అనుకుంటున్నట్టున్నారు. ఆమె లైనప్ చూసిన వారు కూడా ఆ విషయాన్నే కన్‌ఫర్మ్ చేస్తున్నారు. తిరు చిత్రంబలం కాంబో ఈ ఏడాది రిపీట్ అవుతోంది. ధనుష్‌తో ఇడ్లీ కడై సినిమా చేస్తున్నారు నిత్యామీనన్. ఆ సినిమాను తలదన్నేలా ఈ సినిమా ఉంటుందన్నది ధనుష్ చెబుతున్న మాట. ఈ పెయిర్‌కి ఆల్రెడీ సూపర్ పాజిటివ్ బజ్ ఉండటంతో సినిమా అనౌన్స్ చేసినప్పటి నుంచే హైప్ భీభత్సంగా కనిపిస్తోంది. ఇటు విజయ్ సేతుపతితో తలైవన్ తలైవిలో నటిస్తున్నారు. పరోటా మాస్టర్‌గా విజయ్ సేతుపతి, ఆయన భార్యగా నిత్యామీనన్ చేస్తున్న సందడి ఆల్రెడీ ఆడియన్స్ కి రీచ్ కావడం మొదలైంది. సో, ఈ సినిమా రిలీజ్ కోసం మేం వెయిటింగ్ అంటూ పచ్చజెండా చూపిస్తున్నారు ఫ్యాన్స్. ఆల్రెడీ ఈ ఏడాది సంక్రాంతికి కాదలిక్క నేరమిల్లై అంటూ సక్సెస్ చూశారు నిత్యామీనన్. రవి మోహన్ హీరోగా నటించిన ఈ సినిమా కోలీవుడ్‌లో డీసెంట్‌గా హిట్‌గా పేరు తెచ్చుకుంది. ఫ్యామిలీ ఆడియన్స్ కి బాగా కనెక్ట్ అయింది. సో, సూపర్ సక్సెస్‌తో స్టార్ట్ అయిన ఇయర్.. సేమ్ వైబ్‌ని కంటిన్యూ చేస్తుందన్నది నిత్య నమ్మకం.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020